# విద్యార్థి వెలుగు

Volume III-Issue XI

November 2020




# Hangout

Cover Story 4

సంపాదకీయం

# స్టూడెంట్స్ హ్యాంగ్‌ఔట్

"అప్పుడు యేసు దేవాలయ ప్రాంగణంలో ఉన్న సొలొమోను మంటపంలో నడుస్తూ ఉండగా..." (యోహాను 10:23).

హేరోదు రాజు కాలంలోని ఆలయానికి తూర్పు వైపున ఒక మంటపం ఉంది. అదే 'సొలొమోను మంటపం'. యెరూషలేంలోని అతిపెద్ద బహిరంగ ప్రదేశాలలో ఇది ఒకటి. పెద్ద సమూహానికి నెలవు. దేవాలయంలో బలులు, ప్రార్థనలకు ముందు లేదా తరువాత కలుసుకోవడానికి, చర్చించడానికి ప్రజలు వెళ్లే ప్రదేశం.

ఈ మంటపంలోనే 'ప్రతిష్ఠ' పండుగ సమయంలో యేసు ప్రభువు ప్రజలతో మాట్లాడుతూ, బోధిస్తూ, వారితో కలిసి నడిచాడు. ఆయన పునరుత్థానం తర్వాత శిష్యులు కూడా తరచూ ఇక్కడ కలిసేవారు. పేతురు, యోహాను ఆలయంలోకి వెళ్తుండగా పుట్టినది మొదలుకొని కుంటివాడైన వ్యక్తిని స్వస్థపరచిన తర్వాత సొలొమోను మంటపంలో ఉన్న వారియొద్దకు ప్రజలందరూ గుంపుగా పరిగెత్తి వచ్చారు (అపొ.కార్య 3:11). అలాగే అపొస్తులుల ద్వారా అనేక సూచక క్రియలు, అద్భుతాలు జరిగాయి. నమ్మిన వారంతా సొలొమోను మంటపంలో కలుసుకుంటూ ఉండేవారు లేదా హ్యాంగ్‌ఔట్ అయ్యేవారు (అపొ.కార్య 5:12).




అది 1729వ సంవత్సరం. 'యూనివర్సిటీ ఆఫ్ ఆక్స్‌ఫర్డ్' లో నలుగురు మిత్రులు తరచూ హ్యాంగ్‌ఔట్ అయ్యేవారు. వారు బైబిల్, ఆధ్యాత్మిక పుస్తకాలు ధ్యానించడానికి, ఉపవాసం ఉండి ప్రార్థించడానికి సమయం కేటాయించేవారు. క్రమేణా ఇంకొంత మంది వీరితో కలిశారు. 'హోలీ క్లబ్'గా పిలువబడే ఈ గుంపులో ప్రముఖులు జాన్ వెస్లీ, చార్లెస్ వెస్లీ, జార్జ్ వైట్ ఫీల్డ్. వీరు ఇంగ్లాండ్‌లో గొప్ప ఉజ్జీవాన్ని తీసుకువచ్చారు. లక్షల మైళ్ళు ప్రయాణించి సువార్త ప్రకటించారు. వేలకొద్ది ప్రజలు క్రీస్తును విశ్వసించారు. వీరి నుంచే మెథడిస్ట్ సంఘం ఆవిర్భవించింది. ప్రపంచ సౌవార్తీకరణకై అనేక మిషనరీ సంస్థలూ స్థాపించబడ్డాయి.

గతంలో ఒంగోలులోని ఎ.బి.యం కళాశాల టెన్నిస్ కోర్టులో జోసఫ్ అభిషేకరరావు మరి కొందరు విద్యార్థులు కలిసి జరిపిన బైబిల్ స్టడీలు మరియు ప్రార్థనలు క్రైస్తవ లోకానికి, యు.ఇ.యస్.ఐకి గొప్ప నాయకులను అందించాయి. నేడు యు.ఇ.యస్.ఐ లోని విశ్వాస విద్యార్థులంగా బైబిల్ స్టడీలకు, ఇయు కార్యక్రమాలకు, మైక్రోప్రేయర్ సెల్స్‌కు, సహవాసం కొరకు వివిధ ప్రదేశాలలో తరచూ కలుస్తూ ఉంటాం. కోవిడ్‌కు ముందయితే కాలేజీలు, మెస్‌లు, హాస్టల్ టెర్రస్‌లు, స్టూడెంట్ రూమ్స్, ప్లే గ్రౌండ్స్, కెఫేలు, పబ్లిక్ గార్డెన్స్, ఓపెన్ హోంలు.... ఇలా తరచూ కలుసుకొనే ప్లాట్‌ఫామ్స్‌కు కొదవే లేదు. ప్రస్తుత పరిస్థితులను బట్టి డిజిటల్ ప్లాట్‌ఫామ్స్ జూమ్, ఫోన్ గ్రూప్ కాలింగ్, గూగుల్ మీట్ మొదలైన వాటిద్వారా తరచూ కలుస్తూనే ఉన్నాము. ఇవన్నీ మనకు సొలొమోను మంటపాలనే చెప్పవచ్చు. ఈ హ్యాంగ్‌ఔట్స్‌ల ద్వారా క్రైస్తవ సహవాసంలోని మాధుర్యాన్ని అనుభవిస్తున్నామా? మన విద్య, ఆధ్యాత్మిక, సాంఘిక, మానసిక జీవితం మెరుగవుతుందా? వీటి ద్వారా పాపాన్ని జయించడానికి, పవిత్రంగా జీవించడానికి కావాల్సిన ఆత్మీయ బలాన్ని పొందుతున్నామా? మనలలో సువార్త భారం, ప్రేషిత సేవ పట్ల ఆసక్తిని పెంచుతున్నాయా?

– కె. జాన్ భూషణం

**NOVEMBER 2020**
**VIDYARTHI VELUGU**
A publication of the UESI-TS Publication Trust

## విషయ సూచిక

| | |
|---|---|
| Hangout | 4 |
| బంధాలు - సంబంధాలు | 7 |
| మీకాలు | 9 |
| Hangout! Why? | 11 |
| అమీ కార్మైకేల్ | 13 |
| మనోనేత్రాలతో చూడాలి | 20 |
| EU Ministry @ Gajwel | 22 |
| దేవుని విశ్వాస్యత | 26 |
| Battle | 27 |

## EDITORIAL BOARD

Editor and Publisher:
Mr. Sudhir Kumar Gaddam, Hyderabad.
Managing Editor:
Mr.K.John Bhushanam, Hyderabad.
Litt. Dept. Secretary: Mr.Nani Babu, Hyderabad.
**Members:**
Dr. Mercy Sujatha, Hyderabad.
Mrs. Ruth Vinay, Rangareddy.
Mr. Michael Fernandez, Hyderabad.
Mr. Simon, Hyderabad.
Mr. Enoch.Y., Khammam.

## UESI-TS Account Details

Name - UESI-TS
Bank - State Bank of India
A/C No - **35233350086**
Branch - Barkatpura, Hyderabad
IFSC code - SBIN0007641
Kindly inform the office after depositing amount to Ph. 7386598974


## VV & LITERATURE Account Details

Name - UESI PUBLICATION TRUST
Bank - Canara Bank
A/C No - **0624101037187**
Branch - East Maredpally, Secunderabad
IFSC code - CNRB0000624
Kindly inform the office after depositing amount to Ph. 9491595765

**Note:** This account is only for VV & Literature purchases

Theme for
Dec'20 : Lamb and Lion
Jan'21 : New Education Policy 2020 (NEP 2020)

**Note:** Please send your write-ups on or before 15th of every month to editorvv2018@gmail.com



**ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు**

## విజ్ఞప్తి

మీ
ఇ.యు, ఇ.జి.యఫ్
స్తుతి మరియు ప్రార్థనాంశాలు
అలాగే
రచనపై ఆసక్తి
కలిగిన వారు తమ
వ్యాసములు, కథలు, కవితలు
**ప్రతి నెల 15వ తారీఖు లోపల**
editorvv2018@gmail.com కు
పంపించగలరు

**Contact:**
The Editor, Vidyarthi Velugu
UESI-Telangana State Office, Flat No.107,
Archana Enclave, Near Mahindra Hills Cross Road,
East Marredpally, Secunderabad - 500026
Call or Whatsapp to Phone No. : 9491595765
Email id: editorvv2018@gmail.com





Ecclesiastes 4:9 - "Two are better than one; because they have a good reward to their labour." When individuals work together they can double their strength and get much more done as a team, they also reap the value of having worked in unison, thus creating harmony instead of disorder. No one lives on mission for God alone.

Proverbs 27:17- "Iron sharpens iron and one man sharpens another."

Life is better together... life is better and stronger connected. In the present situation of Corona pandemic, everyone understood this truth. We were made for the community, to share our lives with one another and serve alongside one another. Even Jesus sent his disciples out two by two. From the beginning of the Bible where God created a partner for Adam, to the nation of Israel, to Paul's letters to churches and communities in the New Testament and finally to the Revelation where we glimpse eternity together as God's people - we see that God never intended for us to make it on our own. The common activities of worship, prayer, celebration, and service which sustain our life together enlarge our capacity to experience more of God.

About that time Jesus went off to a mountain to pray and he spent the whole night there.. The next morning, he called his disciples together and chose 12 of them to be his apostles. Jesus was not a lone ranger. One of his first strategies as he began his public ministry was to surround himself with a small group of disciples. For three years they would share life, travelling and

ministering together. Jesus poured his heart and soul into this group as he taught them and modelled practises like prayer, serving, and healing. Our life with God is not a solo event; we are in this together.



Hangout means a place where a person frequently visits for socialisation or recreation. Hang out in campus can be the best student corner of believers for fellowship, evangelism, prayer and enjoyment as well. Hanging out with our fellow believers and friends adds a chill factor to our life in campus. Groups are where we find a spiritual family too, friends become family and we find encouragement and joy that our hearts need. This gives us a great courage and confidence and help us to grow spiritually and to raise our testimony. In the campus hanging out with friends is the coolest option to enjoy the life, everyone love it and have wonderful memories of their college days. We can hang out with believers and unbelievers as well. The top places to hang out are play zones, hostels and dining areas, College stairs and steps, free Wi-Fi zones, chai stall, cafeteria, library and many crossroads in the campus. We as EU students in campus can use this hangout spots for the ministry. They can be the hotspots to interact and reach students, indeed it's a wonderful opportunity to present gospel, have chats and discussions on common problems that students face, take practical talks, EBSs, BBSs, MPCs. Minicamps and one day retreats can be best planned online or off-line.

In the present era of Corona pandemic, we seek to leverage New technology for the advancement of God's Kingdom. Following are the some ideas in this online age :



**1.** We can plan online meet with a maximum number of 15 students, one presenter with interactive chat and some online games.




**2.** We can start bible studies for small groups and also can plan prayer meets remotely.



3. Talk to one friend daily at least, Get to know how he or she feeling, know their need prayer request if any and be there for them.



5. Reach out to the friends who have depression, anxiety, and lonely issues.



4. Send a text of Bible verses, small devotions, and encouraging quotes. Send jokes and funny videos too.

7. We can read a small story or a devotion on-call for a friend.





6. Have a virtual chat.




8. Plan a bible quiz or can conduct competitions online like essay writing on bible characters, or can encourage our group on content writing by giving some topics, we can also conduct elocution and debate competitions as well on general student problems and biblical topics too.

On the whole, hang out with friends in campus is the best way to reach the students and to win them for His glory. In the present situation of entire world in "online mode", we have to adapt to the new technology for the advancement of God's kingdom. We EUs and EGFs, must learn to cultivate new ideas, new apps and new technology to do God's work. We can have online hang out to evangelise and disciple students and help them to grow spiritually so that they can serve the church and the society. Hangout indeed gives a wonderful experience to learn together, mature together, pray together, grow together and much more in moulding our lives as disciples of Jesus Christ.


**- BEULAH PRAKASH,**
**Vanasthalipuram**





# బంధాలు – సంబంధాలు

వేగంగా పరిగెడుతున్న జీవిత విధానంలో అందరం చాలా బిజీగా అయిపోయి ఎవరి పరుగులు వారు పెడుతూ, పడుతూ లేస్తూ ఒకర్ని గురించి ఒకరం పట్టించుకోలేనంతగా సొంత పనులతో క్షణం తీరిక లేకుండా ఉన్న మనందరికీ ఆకస్మికంగా, తీవ్రంగా కలిగిన ఒక కుదుపు కరోనా వైరస్. లాక్ డౌన్, సోషల్ డిస్టెన్స్, క్వారంటైన్, ఐసోలేషన్ వంటి వాటితో మానవాళికి బంధాల విలువ ఎంతో బాగా అర్థమైంది. పైగా సంబంధ బాంధవ్యాలకు అలమటించిపోవడం కూడా చూస్తున్నాం. లాక్ డౌన్‌లో చాలామంది ఒంటరితనం వల్ల భయాందోళనలకు, ఒత్తిడికి గురై మానసిక ఆరోగ్యాలకు, డిప్రెషన్‌కు, ఆత్మహత్యలకు దారి తీసిన వైనం మనకందరికీ తెలుసు.

ఒకరకంగా మానవాళి సంబంధాలకు వాటి ప్రాముఖ్యతను కరోనా మనకు గుర్తు చేసింది. పరిస్థితులు అన్ని బాగున్నప్పుడు తమదైన లోకంలో ఒంటరిగా ఉండటానికి ఇష్టపడినవారు ఇప్పుడు ఐసోలేషన్ అంటేనే భయపడే పరిస్థితి.



నిజానికి దేవుడు మనలను ఒంటరిగా ఉండేలా సృజించలేదు. పైగా ఒంటరిగా ఉండటం మంచిది కాదని దేవుడు చూసాడు. ఒకరితో ఒకరం కలిసి ఉండటం అనేది మన నిర్మాణంలోనే ఒక భాగంగా ఉంది. సృష్టికర్తయైన దేవునితోను, తోటి మానవులతోను సంబంధ బాంధవ్యాలు కలిగి కలిసి జీవించడం దేవుని చిత్తం. మన స్వయంకృతాపరాధం మనల్ని దేవుని నుండి దూరం చేసింది. అయితే ప్రభువైన యేసు క్రీస్తు మరణ పునరుత్థానాలు, ఆయన కృప మనల్ని తిరిగి తండ్రితో సమాధానపరిచింది. అయితే, అత్యంత బాధాకరమైన విషయం ఏమిటంటే రక్షించబడిన తరువాత కూడా దేవునితోను సహవాసంలోను సరిగ్గా ఉండకపోవడం. "తీగ ద్రాక్షావల్లిలో నిలిచియుంటేనే గాని తనంతట తాను ఏలాగు ఫలింప లేదో అలాగే నా యందు నిలిచియుంటేనే కాని మీరు ఫలింపరు" అని ప్రభువు ఖచ్చితంగా సెలవిస్తున్నారు (యోహాను 15:1-8). "ఆయన ప్రత్యక్షమగునప్పుడు ఆయన రాకడ యందు మనము ఆయన యెదుట సిగ్గుపడక ధైర్యం కలిగియుండునట్లు మీరు ఆయన యందు నిలిచియుండుడి" (1 యోహాను 2:28). ఆయనతో కనెక్ట్ అయ్యి ఉండడం, ఆయనలో నిలిచియుండడం విశ్వాసులకు చాలా అవసరం.



రక్షణ పొందిన విశ్వాసులందరిని ఆయన తన కుటుంబంలో ఒక సభ్యునిగా, ఆయన శరీరంలో ఒక అవయవంగా, ఆయన మందిరంలో ఒక సజీవమైన రాయిగా తన సంఘంలో, సహవాసంలో చేర్చాడు. యోహాను 17:20-21లో "తండ్రీ, నాయందు నీవును నీ యందు నేనును ఉన్నలాగున వారును మనయందు ఏకమైయుండవలెనని వారి కొరకు మాత్రము నేను

ప్రార్థించుటలేదు; వారి వాక్యము వలన నాయందు విశ్వాసముంచువారందరును ఏకమైయుండవలెనని వారికొరకును ప్రార్థించుచున్నాను." మన కొరకైన ప్రభువు ప్రార్థన ఇది. ప్రభువు నందు విశ్వాసముంచు వారందరును ఐక్యత కలిగి ఉండాలని పౌలు కూడా వ్రాస్తున్నాడు. "సమాధానమను బంధముచేత ఆత్మ కలిగించు ఐక్యమును కాపాడుకొనుటయందు శ్రద్ధ కలిగిన వారై..." (ఎఫెసీ 4:1-3). ఈ విషయంలో మన ప్రయత్నం, శ్రద్ధ చాలా అవసరం.

విశ్వాసి దేవునిలో ఎదుగుటకు దేవుడు చేసిన ఒక చక్కటి ఏర్పాటు తోటి విశ్వాసుల సహవాసం. వాక్యమును శ్రద్ధగా చదువుటకు, బాగా అర్థం చేసుకొనుటకు ప్రార్థనలో ఎదుగుటకు, బలపడుటకు మరియు స్థిరంగా నిలిచి ప్రకాశించుటకు సహవాసం మనకు ఎంతో ఉపకరిస్తుంది. ప్రభువు నుండి మనం నేర్చుకుంటున్న ప్రేమ, వినయం, సాత్వికం, దీనత్వం, దీర్ఘశాంతం మొదలైనవి సహవాసంలో తోటివారితో మనం వ్యవహరిస్తున్న తీరును ప్రతిబింబిస్తుంది.



దేవుడు అందరికీ ఇచ్చిన ప్రత్యేక సామర్థ్యాలను గుర్తించడం, ప్రోత్సహించడం, అవసరాలు గుర్తించడం, అవసరమైన చోట సాత్వికంతో పనిచేయడం లాంటివి మనం దేవునిలో ఎంత వరకు ఎదుగుతున్నామో సూచిస్తాయి.

సామెతలు 27:17 ప్రకారం, "ఇనుముచేత ఇనుము పదునగును, అట్లు ఒకడు తన చెలికానికి వివేకము పుట్టించును" అలాగే 27:9 ప్రకారం, "తైలమును, అత్తరును హృదయమును సంతోషపరచునట్లు చెలికాని హృదయములో నుండి వచ్చు మధురమైన మాటలు హృదయమును సంతోషపరచును."

స్వార్థం, గర్వం మన యొక్క సంబంధాలను పడగొట్టేవిగా ఉంటాయి. 'సారీ' అనే ఒక్క మాట సంబంధాలను నిలబెడుతుంది. 'ఈగో' అనేది సంబంధాలను త్రుంచి వేస్తుంది. ఏ ఒక్కరం పరిపూర్ణులం కాదనే విషయం గుర్తుంచుకోగలిగితే ఇతరులలో ఉన్న పొరపాటులు లేదా తప్పిదాలను క్షమించడం పెద్ద కష్టమేమీ కాదు.




దాసులుగా ఉండడానికి బదులు ప్రముఖులుగా ఉండగోరితే ఇక కలహాలకు, విభేదాలకు సహవాసంలో కొదవే ఉండదు. మనలో ఎంతమంది ఎదుటివారిని తన కంటే యోగ్యులుగా ఎంచగలుగుతున్నాం.



యోనాతాను వలె మన స్నేహితులను, సహవాసంలోని వారిని నిస్వార్థంగా ప్రేమించి ప్రోత్సహించగలుగుతున్నామా? బర్నబా వలె వెనుకబడిన వారిని, బలహీనులను వెదికి బలపరిచి వారిని కట్టగలుగుతున్నామా?


అంద్రెయ, ఫిలిప్పు లాగ ఒక్కొకరిని సహవాసమునకు చేర్చగలుగుతున్నామా? ప్రజలు నిజమైన స్నేహితుని కోసం, తమను పట్టించుకొని వారి గాధలను, వ్యధలను వినేవారి కొరకు, నిజమైన సహవాసం కొరకు ఎంతో మంది అలమటిస్తున్నారు. అట్టి వారికి మన చెవినిద్దాం. ప్రభువుతోను, ఆయన బిడ్డలతోను సహవాసం కలిగియుండుటకు ప్రోత్సహిద్దాం.

విశ్వాసులంగా మన సంబంధాలు దేవునితోను, సహవాసంలోను ఎలా ఉన్నాయో పరిశీలించుకుందాం, సరి చేసుకుందాం.

– భాను శ్రీ, హైదరాబాద్

********





Price: 160/-

'BE A PEOPLE PERSON'
BOOKS ARE AVAILABLE FOR SALE.
FOR COPIES, CONTACT
UESI-Telangana State Office,
Flat No.107, Archana Enclave,
Near Mahindra Hills Cross Road,
East Marredpally, Secunderabad - 500026
Call or Whatsapp to Phone No. : 9491595765



# మీకాలు

**"స్త్రీ బలహీనమైన ఘటం - సాటియైన సహాయం**
**అణుకువ, విశ్వాసం - ఆమెకు అందం**
**యధార్థత, సుబుద్ధి - ఆమెకు సుగుణం**
**విరిగి నలిగిన హృదయం - ఆమెకు అంతరంగ సౌందర్యం"**

వీటికి భిన్నమైన వ్యక్తిత్వం గల స్త్రీ **"మీకాలు"**

### అర్థం

మీకాలు అనగా 'దేవుని పోలినవాడెవడు' అని అర్థం. ఇది ఒక హిబ్రూ పదం.

### కుటుంబ నేపథ్యం

ఇశ్రాయేలు రాజు సౌలు. అతని భార్య పేరు అహీనోయము. వీరికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. కుమారులెవరనగా యోనాతాను, ఇష్వీ, మెల్కీషూవ. కుమార్తెలు – పెద్ద కుమార్తె మేరేబు, చిన్న కుమార్తె 'మీకాలు' (1 సమూ 14:49–50).

మీకాలు దావీదు మహారాజుకు మొదటి భార్య (1 సమూ 18:27). దావీదు జీవితంలో మీకాలు పాత్ర చాలా కీలకమైంది. వీరిద్దరి జీవితాలు రెండు వేర్వేరు మార్గాల్లో మలుపు తిరిగాయి.

మీకాలు, దావీదు మధ్య సంభాషణ రెండుసార్లు మాత్రమే జరిగినట్లు బైబిల్లో చూస్తాం.

1. సౌలు దావీదును చంపాలని ప్రయత్నించినప్పుడు (1 సమూ 19:11).
2. దేవుని మందసం దావీదు పురమునకు వచ్చినప్పుడు (2 సమూ 6:20)

### బలాలు

* దేవుని చేత అభిషేకించబడిన యధార్థుడు, సుందరుడు, సుబుద్ధి గల దావీదును వివాహం చేసుకుంది (1 సమూ 16:12–13, 18:5; 14–15).
* ఆపదలో తన భర్తకు సహాయం చేసి తన తండ్రి బారి నుండి కాపాడింది.
* క్లిష్ట పరిస్థితుల్లో సమస్యను ఎదుర్కొనే సామర్థ్యం గలది.

## బలహీనతలు

* మీకాలు సరైన వ్యక్తిని ఎన్నుకున్నది కానీ మంచి దృక్పథం కలిగిన వ్యక్తి కాదు.
* దేవుని యందు భయభక్తులు గల, ప్రార్థన పరుడైన దావీదును వివాహం చేసుకుంది కానీ తన జీవితంలో ఎన్నడూ దేవునికి స్థానం ఇవ్వలేదు.
* వివాహం చేసుకుంది కానీ వివాహంలో వృద్ధి పొందుటకు ప్రయత్నించలేదు.
* దావీదును ప్రేమించింది కానీ తన ప్రేమను అందించలేకపోయింది. దేవుడు ఆమెలో లేడు గనుక దావీదు ప్రేమను పొందలేక పోయింది.
* ఆధ్యాత్మిక ఐక్యత లోపించడం వలన వివాహంను విచ్ఛిన్నం చేసుకుంది.
* దావీదును భర్తగా కలిగియుండగా మరొక వ్యక్తిని (పల్తీయేలు) వివాహం చేసుకుంది. తండ్రి రాజకీయ కుట్ర వల్ల సరైన నిర్ణయం తీసుకోలేక, తండ్రికి చెప్పలేక, వివాహ బంధంకు స్థిరంగా కట్టుబడి నిలబడలేక, విజయవంతమైన వివాహబంధమును కలిగి ఉండలేకపోయింది.
* దావీదు వెల చెల్లించి మీకాలును తిరిగి తెచ్చుకొనప్పటికీ, ఆమె జీవిత పర్యంతం సరైన ప్రేమను దావీదు పట్ల చూపించలేకపోయింది.
* సమర్పణతో తన భర్త పూజించిన యెహోవా దేవునిని ఆమె ఎన్నడూ సందర్శించుటకు ప్రయత్నించలేదు.
* మందసమును దేవుని సన్నిధికి గుర్తుగా దావీదు భావించినట్లు మీకాలు భావించలేదు. అటువంటి మనస్సు ఆమె కలిగియుండలేదు.
* తన భర్తను అపహాస్యం చేసి మాట్లాడింది (1 సమూ 6:20).
* భర్తతో కలిసి దేవుని ఆరాధించే అవకాశం వచ్చినా సద్వినియోగం చేసుకోకపోవడం వల్ల వ్యక్తిగతంగా, ఆధ్యాత్మికంగా ఆశీర్వాదాలు కోల్పోయింది.
* దేవుడిచ్చు బహుమానం (గర్భఫలం) పొందలేదు (2 సమూ 6:22).



## నేర్చుకోవాల్సిన పాఠాలు

* మొదటి ప్రేమ, మొదటి స్థానం దేవునికి మాత్రమే ఇవ్వాలి.
* వివాహం అన్ని విషయాల్లో ఘనమైనది, పవిత్రమైంది. కాబట్టి ప్రార్థనపూర్వకంగా దైవచిత్తానుసారంగా వివాహం కొరకు సిద్ధపడాలి. సరైన నిర్ణయం తీసుకొనేటట్లు గైడ్ చేయాలి.
* ఫలించి అభివృద్ధి పొందాలనేది దేవుని సంకల్పం. దేవునిలో మనం నిలిచియుంటే బహుగా ఫలిస్తాం (యోహాను 15:5).
* మన నుండి దేవుడు ఆశిస్తుంది ఆత్మఫలంతో కూడిన ఫలభరితమైన క్రైస్తవ జీవితం (గలతీ 5:22).
* దేవుని చిత్తానుసారంగా నడుస్తూ ఆయనపై ఆధారపడినప్పుడు దేవుని ఆశీర్వాదం పొందుకుంటాం.

## ముగింపు

* దావీదు, మీకాలు వివాహం చరిత్రలో ఒక హెచ్చరికగా కనిపిస్తుంది.
* మీకాలు వ్యక్తిగతంగా, కుటుంబపరంగా ఎలాంటి ప్రయోజనం, ప్రభావం లేకుండానే తన జీవితాన్ని ముగించింది.
* ఆధ్యాత్మిక ఐక్యత లోపిస్తే జీవితంలో ఎదురయ్యే సమస్యల వల్ల వివాహం విచ్ఛిన్నమయ్యే అవకాశం ఉంటుంది.
* పరిశుద్ధాత్మ ద్వారా దేవుని ప్రేమ మన హృదయాల్లో కుమ్మరింపబడింది (రోమా 5:5). దేవుని ప్రేమతో మనం ఎక్కువగా నింపబడుతుంటే అవహేళన, అనుమానాలకు తావుండదు.
* వివాహ బంధంలో పరస్పర ప్రేమ, గౌరవం, నమ్మకం, నిబద్ధత ప్రాముఖ్యమైనవి.
* వైవాహిక జీవితంలో వచ్చే సమస్యలను గుర్తించి సవరించుకుని పరిష్కరించుకొనుట దేవుని సహాయంతో జరగాలి.
* దేవుడు మనకిచ్చిన రక్షణను బట్టి, చేసిన మేలులను బట్టి దేవుని పట్ల మన వైఖరి, మన హృదయాంతరంగం కృతజ్ఞతతో ఉండాలి.
* దావీదు దేవుని స్తుతిస్తూ, ఆరాధిస్తూ అనేక కీర్తనలు వ్రాసాడు. దేవుని హృదయానుసారుడుగా జీవించాడు. కానీ మీకాలు దేవునికి, దావీదుకి హృదయానుసారంగా జీవించలేదు.



– **బ్యూలా హరిబాబు**, వరంగల్



# Hangout! Why?

Six months into school with daily online classes, monthly competitions, quarterly test, my kid is yet to know a single name of his classmates nor is he able to befriend any. I wonder if he is able to assimilate the idea of sharing, caring, petty fights in the classroom. He'll only try to imagine/imitate the cartoon he watches on the YT. We are a generation entering into an alternative reality of making 'safe distances' and 'limited open homes'.

But, as a millennial teen, I had the luxury of chilling out with my friends day and night, play, gossip, watch, prank, tease, fight with my friends, neighbours, acquaintances with varied degrees of association. It really didn't matter then but later on we realised that every event we shared actually brought us closer. Even the Gen-Z is doing the same but in a virtual arena.

There are no alternatives to certain aspects of humanity, especially sharing. God didn't make man to be alone. He made a companion for him (Gen 2:18). Man is a social being (Ecc 4:9-10). It will be good for a limited time to escape from crowds but we cannot live like that forever. People when asked to stay at home during lockdown proved the theory. We are made to mingle, not to be single.

Life shared is a life lived. Great concepts that drive individuals like vision, passion, values are better caught than taught. They can be effectively passed on to the closest friends or family. So, it is always

advisable to stay close to/ hang out with someone (Prov 24:6). If you start hanging out with people, you end up being the same. Bible says we become wise when we walk with the wise (Prov 13:20). We may create opportunities or events that draw us closer to one another, like staying as a bunch of roommates, a weekend at a friend's place, long drives, arranging cooking parties, pray together, attend camps and retreats, the list can go on.

Camps and campus are two parallel terms. Just like a petri plate, the conditions are in control in our camps. All that you need for your spiritual growth is at your disposal with less chances of infection. You enjoy a great season of learning in camps with wonderful people to teach and train you, transparent people to cheer, guide and appreciate you. However, in this 'age of information', there is always an illusion of considering being informed as experienced. A thin line of practicality separates them both. So, once you are back to the campus/ hostel/college/room, there is a whole new world to treat you bad really good. You are drawn to cross-roads to choose between the way of the world or the way you were taught; to succumb to peer pressure, or to challenge others, or find a congenial way without compromise. This is where your 'hangout' community of like-minded faith come into picture.

Your hangout community of believers are always with you in your walk with Christ. They share your joys, understand your passion and partake in your hunger for righteousness. They help you face challenges and stand firm in adversities. They encourage you to use your talents and correct you when necessary. In short, they are your buddies for life.

So, hang out! (I Thess 5 :11)

**- B.Dayakar, OU Zone**

♦ ♦ ♦ ♦ ♦ ♦

**NEWS ALERTS**

1. బిహార్ ముఖ్యమంత్రిగా జేడీయూ నేత నీతీశ్ కుమార్ ఏడోసారి ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో గవర్నర్ ఫగు చౌహాన్ ఆయన చేత ప్రమాణస్వీకారం చేయించారు.
2. ముంబయి ప్రధాన కేంద్రంగా ఉన్న భారత ప్రభుత్వ రంగ బ్యాంకు అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. వివరాలు...

   పోస్టులు-ఖాళీలు: ప్రొబేషనరీ ఆఫీసర్లు - 2000

   అర్హత: గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత/డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న వారు అర్హులు.

   వయసు: 01.04.2020 నాటికి 30 ఏళ్లు మించకూడదు.

   ఎంపిక విధానం: ప్రిలిమినరీ, మెయిన్స్ పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

   దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా.

   దరఖాస్తులకు చివరి తేది: 04.12.2020



# అమీ కార్మైకేల్

## (1861-1951)

*"సాతాను మనకన్నా చాలా శ్రద్ధగలవాడు ఎంత ఖర్చు అవుతుందో మనం ఆలోచించే లోపే అతడు ఆ అవకాశం కానేస్తాడు"*

*- అమీ కార్మైకేల్*

చాలా సంవత్సరాల క్రితం, అమీ కార్మైకేల్ జపాన్‌లోని పర్వత గుహలలో ఒంటరిగా ఉండి తన భవిష్యత్ గురించి ప్రార్థించింది. ఉత్తర ఐర్లాండ్‌లోని తన ఇంటి నుండి ప్రయాణించి జపాన్ దేశంలో మిషనరీగా పనిచేసింది. కాని దేవుడు తనను మరో దిశలో నడిపిస్తున్నాడని ఆమెకు తెలుసు. ఆమెకు చాలా ప్రశ్నలు వచ్చాయి. తాను ఎప్పుడైనా పెళ్ళి చేసుకుంటుందా? పిల్లలు పుడతారా? ఒంటరిగా ప్రభువు సేవను కొనసాగిస్తే తాను జీవితాంతం ఒంటరిగానే మిగిలిపోతుందా? "నన్ను విశ్వసించిన వారెవ్వరూ వదిలివేయబడరు" అని ప్రభువు తనతో చెప్పినట్లు భావించింది. భారతదేశానికి తనను మిషనరీగా వెళ్ళడానికి ప్రభువు పిలుస్తున్నాడని తెలుసుకొని ఆ దేశ విషయాలను సేకరించి ప్రార్థించింది. దోనావూర్ నందలి ఆలయ బాలికల దుస్థితి తెలుసుకొన్నప్పుడు వారిని రక్షించడంపై తన పరిచర్యను కేంద్రీకరించింది. అనేక ఆటంకాలను ఎదుర్కొని, ఆమె బృందాలు డజన్లకొద్దీ ఆలయ బాలికలను రక్షించాయి. కొంతమంది అమీ పరిచర్యను కొనసాగించడానికి ఆమెతోనే ఉండిపోయారు. ఆమె ఒంటరితనాన్ని అనుభవించటానికి బదులుగా అనేకమంది పిల్లలకు తల్లి అయ్యింది.

### బాల్య జీవితం


ఉత్తర ఐర్లాండ్ దేశానికి చెందిన ఒక మధ్య తరగతి కుటుంబంలో అమీ జన్మించింది. ఆమె తల్లిదండ్రులు ఎంతో దైవ భయం కలిగినవారు. ఆమె కూడా చిన్నతనం నుండి దేవుని యెడల ప్రేమ కలిగి తన 3 సం॥ల వయస్సులోనే తన పడక మీద ఉండి "తండ్రీ, దయచేసి వచ్చి నాతో ఇక్కడ కూర్చో" అని ప్రార్థించేది. 16 ఏళ్ళ వయస్సులో రక్షణానుభవాన్ని పొంది తన భవిష్యత్తు జీవితాన్ని క్రీస్తుకు సమర్పించింది. సాంఘిక సేవ అంటే ఎంతో ఇష్టపడే అమీ అనేక కార్యక్రమాలను చేపట్టింది. వాటిలో మిల్లు కార్మికులుగా ఉండే బాలికలకు 'వెల్‌కం హాల్' నిర్మాణం ముఖ్యమైనది. ఆమె ఒంటరిగా 'దేవుని వైపు చూచుట' అనే సిద్ధాంతాన్ని నేర్చుకుంది. తనకు కావాల్సిన ఆర్థిక అవసరాల కొరకు తన జీవిత కాలమంతా అమీ దేవుని పైనే ఆధారపడింది.

కార్మైకేల్ కుటుంబం మాంచెస్టర్ నగరానికి వలస వెళ్ళినప్పుడు అమీ అక్కడ మురికివాడల్లో యాన్‌కోట్స్ చెందిన ఫ్రాంక్ క్రాస్‌లేతో కలిసి పని చేసింది. 1888లో ఆమె మొదటిసారిగా కేసేవిక్ కన్వెన్షన్‌ను దర్శించింది. దాని సహాయ సంస్థాపకుడైన రాబర్ట్ విల్సన్ అమీకి మంచి మిత్రుడిగా ఉండేవారు. కేసేవిక్ వారు అమీని మిషనరీగా ఎన్నుకొని చైనాకు గాని, ఆఫ్రికాకు గాని పంపవలెనని తలంచారు. 'తలుపులను తట్టుట' అనే కార్యక్రమంలో భాగంగా 1889లో ఆమె జపాన్ దేశానికి ప్రయాణమయ్యింది. కానీ ఒక సంవత్సరం తర్వాత అనారోగ్య కారణంతో ఇంగ్లాండ్ దేశానికి తిరిగి వచ్చింది.

## భారతదేశానికి మిషనరీగా అమీ

1895లో ఆమె చర్చ్ ఆఫ్ ఇంగ్లాండ్‌కు చెందిన జెనానా మిషనరీ సొసైటీ వారిచే దక్షిణ భారతదేశంలోని బెంగళూరుకు పంపబడింది. ఆమె తిరునల్వేలి జిల్లా నందు తన స్థావరమును ఏర్పరచుకుని దక్షిణాది చివరివరకు రెవ.వాకర్ దంపతులతో కలిసి సువార్త ప్రకటించే కార్యక్రమాలను చేపట్టింది. అమీ త్వరలోనే తన చుట్టూ ఉన్న రక్షణ పొందిన స్త్రీలతో ఒక గుంపు ఏర్పాటు చేసింది. వీరి గుంపును 'పాలపుంత' అని పిలిచేది అమీ. వీరు అక్కడి గ్రామాలను దర్శించి స్త్రీలకు, పిల్లలకు సువార్తను బోధించేవారు. ఒకసారి ఇద్దరూ తమ గృహాల నుండి తప్పించుకొని వాకర్ దంపతుల వద్దకు రక్షణ కొరకు వచ్చారు. వారందరిపై దౌర్జన్యం, హింస జరుగుతుందనే భయంతో వారు దోనావూర్ వెళ్లాలని నిశ్చయించుకున్నారు.

## దేవాలయపు బాలబాలికలను సంరక్షించుట



దోనావూర్ నందు 1901లో మొట్టమొదటి సారిగా అమీ ఒక బాలికను ఆలయం నుండి రక్షించింది. కొందరు క్రైస్తవ స్త్రీలకు ఆ బాలిక ఒక రాత్రి సమయంలో కనబడింది. ప్రీనా అనబడే ఆ బాలిక ఉన్నత కులమునకు చెందినది. ఆమె ఆ రాత్రి ఆహారం తీసుకోకుండానే నిద్రించింది. వారి ఆహారం తినడం వలన తన నియమాలకు భంగం కలుగుతుందని ఆమె భయపడింది. తర్వాత రోజు వారు ఆమెను అమీ వద్దకు తీసుకొని వచ్చారు. ఆమె ఆ బాలికను తన చేతుల్లోకి తీసుకుని ముద్దు పెట్టింది. ఆ బాలికకు తన సొంత తల్లి గుర్తుకు వచ్చింది. ప్రీనా అప్పటికి ఒకమారు ఆలయం నుండి తప్పించుకుని వచ్చింది. కానీ, ఆమె తల్లిదండ్రులు బలవంతంగా ఆలయానికి పంపారు. అక్కడినుంచి తప్పించుకుని వచ్చినందుకు ఆమె రెండు చేతులు పై ఇనుప కడ్డీలతో వాతలు పెట్టారు. ఈసారీ ప్రీనా అమీ వద్దనే ఉండటానికి ఇష్టపడింది.


ఆలయంలో ఉండే స్త్రీలు అమీని 'పిల్లలను పట్టుకెళ్ళే మిస్సీ అమ్మాళ్' అని పిలిచేవారు. అమీ వద్దకు వచ్చిన బాలికకు అక్కడ తను సంతోషంగా ఉన్నట్లు భావించింది. తాను తిరిగిరానని ఆలయపు స్త్రీలతో ఖండితంగా చెప్పింది. ఆ దినం నుండి అమీ ఆమెకు తల్లిలా వ్యవహరించింది. ప్రీనా తన జీవితాంతం అమీ వద్దనే గడిపింది. ఆలయంలోని జీవితం గురించి తెలుసుకున్న అమీ ఎంతో దిగ్భ్రాంతి చెందింది. వారిని గూర్చిన వాస్తవాలను వెలికి తీసింది. వీరంతా బలవంతంగా వ్యభిచారం వైపునకు త్రోయబడుచున్నారని ఆమె గుర్తించింది.

## దోనావూర్ సహవాస స్థాపన

ఆలయానికి ఇవ్వబడిన బాలలు ఎక్కువగా వివాహేతర సంబంధాల వలన వివాహ జీవితం సరిగా లేని దంపతులకు జన్మించిన వారు, వదిలివేయబడిన భార్యలకు లేదా విధవరాండ్రకు జన్మించినవారు. మరికొందరు అనారోగ్యంతో నుండి కోలుకొనుటచే దేవునికి బహుమతిగా సమర్పించబడిన వారు. ఆలయంలో వారికి నృత్యం, సంగీతం మొదలగు వాటిలో శిక్షణనిచ్చేవారు. దేవుని ఊరేగించే సమయంలో దీపాలను మోయుట, వింజామరలను విసిరే పనులకు ఉపయోగించేవారు. అంతేకాకుండా, పురుషులు తమ కోర్కెలు తీర్చుకొనుటకు వారిపై అత్యాచారాలకు పాల్పడేవారు. దీనినంతటిని దుష్టమైన చర్యగా భావించిన అమీ దీనిని ఖండించింది. ఆమె పరిచర్య గురించి తెలిసిన కొందరు పసిపిల్లలను ఆమె సంరక్షణలోనికి తెచ్చేవారు. అమీతో ఉన్న స్త్రీల గుంపు పరిచర్య భారమును గమనించి పిల్లలను పెంచుటలో, శిక్షణ ఇచ్చుటలో అమీకి సహాయ సహకారాలను అందించారు.



దోనావూర్‌కు వెలుపల ఒక అనువైన స్థలం కొని అక్కడ ఒక భవనాన్ని నిర్మించింది. ఎక్కువ మంది పిల్లలు వచ్చుటచే మరికొన్ని క్రొత్త కేంద్రాలను ఏర్పాటు చేసింది. దోనావూర్ ఎగువన ఉన్న అడవుల్లో ఉండే కార్మికులు, వారి పిల్లల కొరకు ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేసింది. మానసిక వికలాంగులైన బాలల కొరకు ప్రత్యేక గృహాలను నిర్మించింది. ఆమె నిర్మించిన ఆసుపత్రి భవనాలు 'పరలోక స్వస్థత స్థలం' అని పిలువబడేవి.



### ప్రార్థన జీవితం

ప్రార్థనలో తప్ప ఎక్కడా ఎటువంటి విన్నపం చేయకయే ఆమె తన అవసరాలను తీర్చుకొనగలిగేది. ఆమె డైరీ అంతా తన ప్రార్థనలకు వచ్చిన జవాబులతో నిండి ఉండేది. ఆసుపత్రిని నిర్మించే సమయంలో 'పదివేల' కొరకు పనివారు మరియు బాలబాలికలతో కలిసి ప్రార్థించింది. 1 యోహాను 5:14-18 ప్రకారం, అడిగిన వాటన్నిటినీ వీరు పొందగలిగారు.

### ముగింపు

1931 అక్టోబర్ 24 ఉదయకాల సమయంలో అమీ తన దిన కార్యక్రమాల విషయమై దేవుని సన్నిధిలో గడిపింది. "నీవు కోరిన విధంగా నన్ను చేయనిమ్ము, ఈ నా ప్రియమైన వారికి సహాయం చేసే విధంగా ఉండుటకై వారికి ఉపయోగకరంగా నన్ను మలచుము" అని ప్రార్థించింది. మధ్యాహ్నమున ఆమె పడుట వలన కాలు విరిగింది. దానికి తోడు అనేక అనారోగ్య సమస్యలతో 36 సం॥లు మంచానికే పరిమితమయ్యింది. ఆమె పడకలోనే తన కర్తవ్యాలను నిర్వహించేది. అనేక ఉత్తరాలు రాసేది. అప్పటికే అనేక పుస్తకాలను రచించిన అమీ ఈ కాలంలో 13 పుస్తకాలను రచించింది. తన ఇతర ప్రచురణలను కూడా సవరించింది. ఆమె పెంచిన పిల్లలు అందరూ దేవునికి మహిమకరంగా తమ జీవితాల్లో స్థిరపడ్డారు. ఇండియాలో ఆమె గడిపిన జీవితమంతా ఒక యుద్ధరంగంలో పోరాడే దృక్పథంతో "క్రీస్తు నెరుగుట అనగా ఆయన యొక్క పునరుత్థాన శక్తి మరియు శ్రమలలో పాలు పొందడమే" అనే సత్యాన్ని ఆమె అనుభవపూర్వకంగా గ్రహించింది.

– **రూత్ వినయ్**, రంగారెడ్డి జిల్లా






## నార్త్ తెలంగాణ

రీజనల్ కో–ఆర్డినేటర్: సహో. కె. శ్రీనివాస్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్:
ఆదిలాబాద్ – సహో. లూథర్ కింగ్
కరీంనగర్ – సహో. డి. రాము
స్టాఫ్:
కరీంనగర్ – సహో. ఎన్. మోహన్ & సహోదరి. స్నేహ లత
స్టాఫ్ కో–ఆర్డినేటర్ : ఆదిలాబాద్ – సహో. సి. రఘుపతి

### జెఎన్‌టియు మంథని

ఫైనల్ ఇయర్ స్టూడెంట్స్ ఎగ్జామ్స్, బ్రదర్ శివ ఆరోగ్యం, జరిగిన ప్రేయర్ వీక్, ఇనాగరల్, యల్‌టి క్యాంప్, బైబిల్ స్టడీస్, గాస్పల్ ఈవెనింగ్‌ను బట్టి స్తుతించండి

డిగ్రీ స్టూడెంట్స్ సెమిస్టర్ ఎగ్జామ్స్, స్టూడెంట్స్ ఆత్మీయ ఎదుగుదల, నూతన విద్యార్థుల కాంటాక్ట్స్, బ్రదర్ శివ కుటుంబంలో శాంతి, బ్రదర్ ప్రకాష్ గ్రాండ్ మదర్ ఆరోగ్యం, రక్షణ, సిస్టర్ స్వాతి సుఖప్రసవం నిమిత్తం ప్రార్థించండి

### కాటారం

స్థానిక పరిచర్య నిమిత్తం ప్రార్థించండి

### హుజూరాబాద్, జమ్మికుంట

క్రమంగా జరుగుచున్న ఇజియఫ్, నూతన ఇజియఫ్ కమిటీ బట్టి స్తుతించండి

ఇజియఫ్, బిబియస్, యంపిసిలు క్రమంగా జరుగునట్లు, సిస్టర్ జ్యోతి ట్రాన్స్‌ఫర్, సిస్టర్ విశ్వాస మరియు సిస్టర్ మేరీలకు మంచి జాబ్, ఇజియఫ్ కుటుంబాలకు దేవుని కాపుదల, కిట్స్ ఇంజనీరింగ్ కాలేజీలో కాంటాక్ట్స్ కొరకు, మహేష్, అభిలాష్, అఖిల్ ఫ్యూచర్ కొరకు, బ్రదర్ ఆడమ్, బ్రదర్ సునీల్, బ్రదర్ ప్రవీణ్ కుటుంబాలను రీచ్ అగునట్లు, సింగిల్ గ్రాడ్యుయేట్ బ్రదర్ క్రాంతి నిమిత్తం ప్రార్థించండి

### కరీంనగర్

డిస్ట్రిక్ కమిటీ పరిచర్యలో చురుకుగా పాల్గొనుటను బట్టి, జరిగిన ప్రేయర్ కాన్ఫరెన్స్ మరియు యల్‌టి క్యాంప్ కొరకై స్తుతించండి

అక్టోబర్‌లో జరగనున్న గ్రాడ్యుయేట్స్ ఓరియంటేషన్ ప్రోగ్రాం, నవంబర్‌లో ఇవాంజిలిస్టిక్ ప్రోగ్రాం, జనవరిలో డిటి క్యాంప్ నిమిత్తం, సిస్టర్ మోన జాన్ ఆరోగ్యం మరియు సుఖప్రసవం కొరకు ప్రార్థించండి

### జెఎన్‌టియు కొండగట్టు

స్టూడెంట్స్ ఎగ్జామ్స్ ప్రిపరేషన్ కొరకు, పరచర్య దర్శనం కలిగిన విద్యార్థుల కొరకు, క్యాంపస్‌లో బిలీవింగ్ స్టూడెంట్స్ మంచి టెస్టిమోని కలిగి ఉండునట్లు, సెకండ్ లైన్ లీడర్‌షిప్ నిమిత్తం ప్రార్థించండి

## వెస్ట్ తెలంగాణ

రీజనల్ కో-ఆర్డినేటర్: సహో. ఆర్. వినయ్ కుమార్
డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్: నిజామాబాద్ - సహో. జి. మహారాజ్
మెదక్ - సహో. పి. నరేందర్
స్టాఫ్:
ఆర్మూర్-సహో.కె.రవికుమార్ & సహోదరి.అరుణ కుమారి
సంగారెడ్డి - సహో.సి.హెచ్.ప్రభాకర్ & సహోదరి.సుష్మ
స్టాఫ్ ఆన్ ప్రొబేషన్: సిద్ధిపేట-సహో.సి.సిహెచ్.నాగరాజ్

### కామారెడ్డి

ఇయర్ ప్లాన్, డిపిసి-1కు అటెండ్ అయిన స్టూడెంట్స్ మరియు గ్రాడ్యుయేట్స్‌ను బట్టి స్తుతించండి

బిబియస్‌లు, యంపిసిలు క్రమంగా జరుగునట్లు, అక్టోబర్ 16న ఇనాగరల్ మీటింగ్, ఇజియఫ్‌లు క్రమంగా మరియు అర్థవంతంగా జరుగునట్లు ప్రార్థించండి

### నిజామాబాద్ జోన్ -1

బ్రదర్ ప్రమోద్, బ్రదర్ మధు గ్రూప్-4కు సెలెక్ట్ అయినందుకు, బ్రదర్ కార్తీక్, సిస్టర్ కృష్ణవేణిలకు దేవుడు అనుగ్రహించిన సంతానం కొరకు, జరిగిన ఇసిని బట్టి స్తుతించండి

ఫైనల్ ఇయర్ స్టూడెంట్స్ ఎగ్జామ్స్, ఇసి స్టూడెంట్స్ ఫాలో అప్, నూతనంగా చేర్చబడిన విద్యార్థులు పరిచర్య దర్శనం అర్థం చేసుకొనుటకు, స్టాఫ్ కుటుంబం నిమిత్తం ప్రార్థించండి

### సంగారెడ్డి

బ్రదర్ రాజకుమార్‌కు కోవిడ్ నుండి స్వస్థత, దేవుడు అనుగ్రహించిన జాబ్, గర్ల్స్ ఇసిని బట్టి స్తుతించండి

స్టూడెంట్స్ ఎగ్జామ్స్ మరియు ఆత్మీయ ఎదుగుదల, ఎస్టి హాస్టల్ రీచ్ అగునట్లు, ఐఐటిలో బైబిల్ స్టడీస్ స్టార్ట్ అగునట్లు, స్థానిక హాస్టల్స్‌లో బైబిల్ స్టడీస్ ఎఫెక్టివ్‌గా జరుగునట్లు ప్రార్థించండి

### సిద్ధిపేట

బ్రదర్ చిరంజీవి, సిస్టర్ బ్యూల కోవిడ్ నుండి కోలుకోవడానికి మరియు వారి పిల్లలకు ఇచ్చిన స్వస్థత, క్రమంగా జరుగుచున్న ఇజియఫ్‌ను బట్టి స్తుతించండి

ఆనంద్ నీట్ రిజల్ట్, సిస్టర్ లావణ్య ఐబిసియస్ ఎగ్జామ్ కొరకు, బ్రదర్ నాగరాజు లెగ్ పెయిన్ తగ్గునట్లు, తన వివాహం కొరకు, బాయ్స్ బిబియస్, గర్ల్స్ ఇబియస్ క్రమంగా జరుగునట్లు, స్టూడెంట్స్ పీజీ మరియు డిగ్రీ ఎగ్జామ్స్, బ్రదర్ ప్రశాంత్ కుటుంబం కరోనా నుండి స్వస్థత నిమిత్తం ప్రార్థించండి

### మెట్‌పల్లి

బ్రదర్ ప్రవీణ్, సిస్టర్ లిడియాలకు దేవుడు అనుగ్రహించిన కుమార్తె కొరకు, బ్రదర్ పవన్‌కు జరిగిన సర్జరీని బట్టి స్తుతించండి

సిస్టర్ సాహస తండ్రి గారికి పూర్తి స్వస్థత, బ్రదర్ అరుణ్ ఆరోగ్యం మరియు తండ్రి గారి స్వస్థత, క్రమంగా ఇజియఫ్, బిబియస్ జరుగునట్లు, బ్రదర్ పవన్‌కు పూర్తి స్వస్థత, అవివాహిత గ్రాడ్యుయేట్స్ సెటిల్మెంట్ నిమిత్తం ప్రార్థించండి

## సెంట్రల్ తెలంగాణ

రీజనల్ కో-ఆర్డినేటర్: సహో. బి. దేవరాజ్
డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్: హైదరాబాద్ - సహో. వై సత్యవేలు
రంగారెడ్డి - సహో. సి. శ్రీకాంత్
స్టాఫ్:
హైదరాబాద్- సహో.కె.గాబ్రియేల్ & సహోదరి.నీతూ మస్సీ
రంగారెడ్డి-సహో.ఎ.అప్పారావ్ & సహోదరి.సుజానా వెస్టన్
కూకట్‌పల్లి - సహో.జి.సందీప్ & సహోదరి.సుమ సింధూరి
స్టాఫ్ ఆన్ ప్రొబేషన్: హైదరాబాద్ - సహో. రాజ్ కుమార్

### బిహెచ్ఇయల్

ఈ ఇయర్ పరిచర్యలో దేవుని నడిపింపు, అర్థవంతమైన ఆన్‌లైన్ బైబిల్ స్టడీస్, యంపిసిలు అర్థవంతంగా జరుగునట్లు, బ్రదర్ సాలుబాబు కుమార్తె ఆరోగ్యం, బ్రదర్ ఆలీస్ విక్టర్ ఆరోగ్యం, బ్రదర్ మణికంఠ ఆరోగ్యం కొరకు, సిస్టర్ రూప, సిస్టర్ ప్రియాంక, సిస్టర్ మెర్సీల ఆరోగ్యం మరియు సుఖప్రసవం, సింగిల్ గ్రాడ్యుయేట్ల జాబ్స్ మరియు వివాహాల కొరకై ప్రార్థించండి

### కూకట్‌పల్లి

జరిగిన వేలడిక్టరీ, క్రమంగా జరుగుచున్న బైబిల్ స్టడీస్, రెగ్యులర్ కాంట్రిబ్యూషన్స్ బట్టి స్తుతించండి

క్రొత్త ఇయు, ఇజియఫ్ కమిటీలు, స్టూడెంట్స్ ఆత్మీయ ఎదుగుదల, సరియైన మెంటరింగ్, అవివాహిత, నిరుద్యోగ గ్రాడ్యుయేట్ల కొరకై ప్రార్థించండి

### సనత్ నగర్

జరిగిన నియంవోపి మరియు కంబైన్డ్ గ్యాదరింగ్‌లను బట్టి స్తుతించండి

సిస్టర్ శ్వేత ప్రవీణ్ సుఖ ప్రసవం, బ్రదర్స్ సురేష్, విశాల్, సాల్మన్, గోపాల్ వివాహాల నిమిత్తం ప్రార్థించండి

## హెచ్‌సియు

స్టూడెంట్స్ స్టడీస్, స్కాలర్స్ రీసర్చ్ వర్క్ కొరకు, యంపిసి సెల్స్ క్రమంగా జరుగునట్లు, ఆన్‌లైన్‌లో జరుగుచున్న బైబిల్ స్టడీస్, అక్టోబర్‌లో జరగనున్న పర్సనల్ ఇవాంజలిజమ్ వర్క్‌షాప్, ఈ అకాడమిక్ ఇయర్ మినిస్ట్రీ గోల్స్ రీచ్ అగునట్లు, నవంబర్‌లో ప్లాన్ చేసిన సైన్స్ టాక్, హెచ్‌సియు జోన్ ప్రేయర్ లెటర్ నిమిత్తం ప్రార్థించండి

## నాచారం

క్రమంగా, అర్థవంతంగా జరుగుచున్న బైబిల్ స్టడీస్, అందరి కుటుంబాలకు దేవుని కాపుదలను బట్టి స్తుతించండి

స్థానిక విద్యార్థుల కాంటాక్ట్స్, చరణ్, శ్యాంల స్టడీస్, సిస్టర్ రత్న సుఖప్రసవం కొరకు మరియు సిస్టర్ చైతన్య ఆరోగ్యం, సింగిల్ గ్రాడ్యుయేట్ల సెటిల్మెంట్ నిమిత్తం ప్రార్థించండి

## సైనిక్‌పురి

నూతన కమిటీ, సిస్టర్ సౌమ్య కోవిడ్ నుండి స్వస్థత, సిస్టర్ సింధూర కుటుంబానికి కోవిడ్ నెగిటివ్ వచ్చిన దాన్ని బట్టి స్తుతించండి

ఆన్‌లైన్ బైబిల్ స్టడీస్ స్టార్ట్ అగునట్లు, యంపిసిల కొరకు, బ్రదర్ సతీష్ రాసిన ఎగ్జామ్ రిజల్ట్, బ్రదర్ ఆనంద్, బ్రదర్ సాగర్, సిస్టర్ లిడియాల వివాహం, బ్రదర్స్ గురవయ్య, వీరేష్, కిరణ్‌ల జాబ్ సెటిల్మెంట్, స్టూడెంట్స్ అందరూ మినిస్ట్రీలో చురుకుగా పాల్గొనునట్లు, బిటెక్ ఎగ్జామ్స్ కొరకై ప్రార్థించండి

## హైటెక్ సిటీ

క్రమంగా జరుగుచున్న బైబిల్ స్టడీస్ కొరకై స్తుతించండి

గ్రాడ్యుయేట్స్ అందరూ పరిచర్యలో చురుకుగా పాల్గొనునట్లు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ కెరీర్, వివాహం, స్థానిక కాలేజీలను రీచ్ అగునట్లు ప్రార్థించండి

## రామంతాపూర్

నూతన ఇజియఫ్ కమిటీ, క్రమంగా జరుగుచున్న ఇజియఫ్, బిబియస్‌లను బట్టి స్తుతించండి

స్టూడెంట్స్ సెమిస్టర్ ఎగ్జామ్స్, గ్రాడ్యుయేట్ కుటుంబాలు, క్రమమైన యంపిసిలు, గర్ల్స్ ఇబియస్, సిస్టర్ మాధవి నాగరాజు సుఖ ప్రసవం నిమిత్తం ప్రార్థించండి

## కొంపల్లి

జరిగిన గాస్పల్ ఈవెనింగ్, ఫాలో అప్, క్రమంగా జరుగుచున్న బైబిల్ స్టడీస్‌ను బట్టి స్తుతించండి

మైక్రో ప్రేయర్ సెల్స్ అర్థవంతంగా జరుగునట్లు, స్టూడెంట్స్ స్టడీస్ నిమిత్తం ప్రార్థించండి

## ఓయు

బ్రదర్స్ గోపి, ప్రసన్న, సిస్టర్ ప్రవల్లిక వివాహాలను బట్టి, బ్రదర్ సునీల్, సిస్టర్స్ అరుణ, మమత కోవిడ్ నుండి పూర్తిగా కోలుకోవడాన్ని బట్టి స్తుతించండి

క్రమంగా బైబిల్ స్టడీస్ జరుగునట్లు, బ్రదర్ రమేష్ సిఎస్ఐఆర్ ఎగ్జామ్ రిజల్ట్ కొరకు, బ్రదర్ దేవరాజు కుమారుని ఇంజనీరింగ్ అడ్మిషన్, బ్రదర్ సత్య కుమార్ కుమార్తె సివిల్స్ ప్రిపరేషన్, అందరి చిల్డ్రన్ స్టడీస్, హెల్త్ నిమిత్తం ప్రార్థించండి

## వికారాబాద్

క్రమంగా జరుగుచున్న ఉదయకాల ప్రార్థనలు, ఇయర్ ప్లాన్ బట్టి స్తుతించండి

డిగ్రీ, ఎంట్రెన్స్ పరీక్షలు రాస్తున్న స్టూడెంట్స్, ఆన్‌లైన్‌లో జరగనున్న బిబియస్, ఇతర మీటింగ్స్ నిమిత్తం ప్రార్థించండి

## జీడిమెట్ల

గాస్పల్ ఈవెనింగ్ ప్రోగ్రాంకు అటెండ్ అయిన 75 స్టూడెంట్స్, బ్రదర్ జాకబ్ కుటుంబానికి కోవిడ్ నెగిటివ్, బ్రదర్ జనార్థన్ న్యూ జాబ్, క్రమంగా ఇస్తున్న కాంట్రిబ్యూషన్ బట్టి స్తుతించండి

జీడిమెట్లలో పరిచర్య, గాస్పల్ ఈవెనింగ్ ప్రోగ్రాంకు అటెండ్ అయిన స్టూడెంట్స్ ఫాలో అప్, అప్ కమింగ్ ప్రోగ్రామ్స్, అందరి కాపుదల మరియు ఆర్థిక అవసరతల నిమిత్తం ప్రార్థించండి

## హయత్ నగర్

బ్రదర్ పాల్‌కు కలిగిన సంతానం బట్టి స్తుతించండి

బ్రదర్ రంగరావ్ కుటుంబం, ఆత్మీయ, ఆర్థిక ఎదుగుదల, బ్రదర్ గాబ్రియేల్ కుటుంబం, ఆత్మీయ జీవితం, బ్రదర్ బాలాజీ ఆర్థికంగా ఎదుగుదల, బ్రదర్ డేవిడ్ కుటుంబం, సంఘ పరిచర్య, బ్రదర్ కోటేశ్వరరావ్ పూర్తి శాలరీ, చిల్డ్రన్ గ్రోత్, స్టడీస్, హాస్టల్స్‌లో క్రమంగా బైబిల్ స్టడీస్ జరుగునట్లు ప్రార్థించండి

## సౌత్ తెలంగాణ

రీజనల్ కో–ఆర్డినేటర్: సహో. వెంకన్న
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: నల్గొండ – సహో. సి.హెచ్. రాబర్ట్
మహబూబ్‌నగర్ – సహో. వెంకటస్వామి
స్టాఫ్:
నల్గొండ – సహో.యన్.శ్రీనివాస్ & సహోదరి.ఉషా
స్టాఫ్ కో–ఆర్డినేటర్: సూర్యపేట – సహో.సుధాకర్
గ్రాడ్యుయేట్ హెల్పర్:–సహో. జి. దేవేందర్, గద్వాల్

### షాద్ నగర్

క్రమంగా జరుగుచున్న ఇజియఫ్ బట్టి స్తుతించండి

రెగ్యులర్ బైబిల్ స్టడీస్, స్పిరిచ్యువల్ గ్రోత్, రెగ్యులర్ కాంట్రిబ్యూషన్ నిమిత్తం ప్రార్థించండి

### సూర్యపేట

గర్ల్స్ ఇబియస్, బ్రదర్ ప్రశాంత్ జాబ్‌ను బట్టి స్తుతించండి

బాయ్స్ ఇబియస్ క్రమంగా జరుగునట్లు, బ్రదర్ ప్రశాంత్ సెటిల్మెంట్, వివాహం, పేరెంట్స్ బిజినెస్ కొరకు, బ్రదర్ సుధాకర్‌కు పరిచర్యలో దేవుని నడిపింపు, సెటిల్మెంట్, పేరెంట్స్ హెల్త్, సిస్టర్స్ నందిని, శైలజ, పూజ సెటిల్మెంట్, సిస్టర్ కరుణ మరియు బ్రదర్ ప్రసన్నల కుటుంబం, హెల్త్ కొరకై ప్రార్థించండి

### జడ్చర్ల

బాయ్స్ మరియు గర్ల్స్ ఇబియస్, యంపిసిలు క్రమంగా జరుగునట్లు, సభ్యులందరి ఆర్థిక అవసరతల కొరకు ప్రార్థించండి

### వనపర్తి

క్రమంగా జరుగుచున్న బిబియస్‌లు, అందరి కాపుదలను బట్టి స్తుతించండి

ఇబియస్‌లు క్రమంగా, అర్థవంతంగా జరుగునట్లు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ సెటిల్మెంట్, గ్రాడ్యుయేట్స్ జాబ్స్, మినిస్ట్రీ, కుటుంబాల నిమిత్తం ప్రార్థించండి

### నల్గొండ

ఔట్ గోయింగ్ స్టూడెంట్స్ కెరీర్, గ్రాడ్యుయేట్స్ మరియు స్టూడెంట్స్ మైక్రో ప్రేయర్ సెల్స్‌లో పాల్గొనునట్లు, అర్థవంతమైన క్వయిట్ టైం కలిగివుండునట్లు, గర్ల్స్ ఇబియస్ స్టార్ట్ అగునట్లు ప్రార్థించండి

### కోదాడ

క్రమంగా జరుగుచున్న బైబిల్ స్టడీస్, బ్రదర్ చిట్టిబాబు దంపతులకు దేవుడు అనుగ్రహించిన కుమార్తె కొరకు స్తుతించండి

ఇ–క్యాంప్‌కు స్టూడెంట్స్ అవైలబిలిటీ, ఎగ్జామ్స్ రాస్తున్న విద్యార్థుల కొరకు, ఔట్ గోయింగ్ స్టూడెంట్స్ ఫ్యూచర్ నిమిత్తం ప్రార్థించండి

## ఈస్ట్ తెలంగాణ

రీజనల్ కో–ఆర్డినేటర్: సహో.వేణు
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: ఖమ్మం – సహో.దయాకర్
వరంగల్ – సహో.యం.అనీల్
స్టాఫ్:
వరంగల్ – సహో.రాజేష్ దాసరి & సహోదరి.జ్యోతి
స్టాఫ్ ఆన్ ప్రొబేషన్: సహో.ఎల్.శ్రీధర్

### కారేపల్లి

డాక్టర్ నరసింహ మరియు కుటుంబం కోవిడ్ నుండి కోలుకోవడాన్ని బట్టి, సీనియర్ స్టూడెంట్స్ కొరకు ఆన్‌లైన్‌లో నిర్వహించబడుచున్న ప్రోగ్రామ్స్ కొరకై స్తుతించండి

బైబిల్ స్టడీస్ క్రమంగా జరుగునట్లు, నూతన విద్యార్థుల నిమిత్తం ప్రార్థించండి

### భద్రాచలం

ప్రస్తుత పరిస్థితులలో జరుగుచున్న బైబిల్ స్టడీస్, బ్రదర్ జ్యోతి ప్రకాష్‌కు దేవుడు అనుగ్రహించిన స్వస్థత కొరకై స్తుతించండి

ఔట్ గోయింగ్ స్టూడెంట్స్ ఫ్యూచర్, స్టూడెంట్స్ యొక్క ఆత్మీయ స్థితి, లోకల్ గ్రాడ్యుయేట్స్ హెల్త్, మినిస్ట్రీ, కెరీర్, కుటుంబాల కొరకై ప్రార్థించండి

### వరంగల్

సిస్టర్ లత మరియు ఆమె కుటుంబ సభ్యులు కోవిడ్ నుండి పూర్తిగా కోలుకొనునట్లు, యాక్సిడెంట్ లో గాయపడిన సిస్టర్ మేరీ అను తండ్రి గారి స్వస్థత, సిస్టర్ కీర్తన కుటుంబ రక్షణ, సిస్టర్ సూసన్ కెరీర్ మరియు వివాహం, సిస్టర్ ఇంద్రజ స్టడీస్, హెల్త్, సిస్టర్ కావ్యకు జాబ్, సిస్టర్ సంధ్య స్టడీస్, కుటుంబ రక్షణ, సిస్టర్ కేత తల్లి గారి ఆరోగ్యం, సిస్టర్ టెహర కుటుంబ ఆదరణ, సింగిల్ గ్రాడ్యుయేట్ల వివాహాల నిమిత్తం ప్రార్థించండి

♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦



# మనో నేత్రాలతో చూడాలి

## మామూలు కళ్ళతో కాదు...

ప్రతి రోజు ఉదయాన్నే అగ్రికల్చర్ యూనివర్సిటీ మెయిన్ గేటు గుండా వాకింగ్‌కు వెళ్తాను. అది మార్నింగ్ వాకైనా నాకదే ప్రేయర్ వాక్. 'అడుగు పెట్టి అడుగు' అనే నినాదం నా గుండెని మౌనంగా తట్టుతూ ఉంటుంది. అంతే మౌనంగా ప్రార్థిస్తూ మందసాన్ని ఎత్తుకుని మౌనంగా 'యెరికో' చుట్టూ తిరిగిన వీరునిలా ఫీలవుతా. ఎంత ప్రార్థించినా... ఎంత ప్రయత్నించినా బాయ్స్ కాంటాక్ట్స్ ఒకటి రెండు తప్ప ఎక్కువ ఉండవు. నేను స్టూడెంట్‌గా ఉన్న రోజుల్లో అన్నవాళ్ళు వచ్చేవాళ్ళు. బైబిల్ స్టడీస్ తీసుకునేవాళ్ళు. బైబిల్ స్టడీ కాకపోయినా కనీసం కలిసి మాట్లాడడానికి వచ్చేవాళ్ళు. అసలు ఇప్పుడు ఇక్కడ ఆ అవకాశమే లేకపోయే. హాస్టల్‌లోకి అడుగు పెట్టాలంటే ఎన్నో రూల్స్, ఎన్నో రెగ్యులేషన్స్. కనీసం వాళ్ళని బయటికి పిలిచి మాట్లాడాలన్నా సెమినార్ ఉందంటారు, ప్రాక్టికల్స్ జరుగుతున్నాయంటారు. వారు చెప్పేది నిజమే కాదనను. కనీసం హాలిడే రోజైనా కలుద్దామని కాల్ చేస్తే "చెప్పడం మర్చిపోయాను ఇంటికి వచ్చాను అన్న" అంటారు. ఇవన్నీ ఆలోచిస్తూ బాధగా అడుగులేస్తున్నా...అసలే పరిస్థితి ఇలా ఉంటే, ఈ లాక్ డౌన్ పుణ్యమా అని యూనివర్సిటీ అంతా ఖాళీగా బోసిపోయినట్లుంది.



...నేను నడుస్తున్న బాటకు ప్రక్కగా పెద్ద మైదానం ఉంది. మైదానం నిండా గడ్డి పరచుకున్నట్లు ఉంది. మైదానం చివరగా పెద్ద చెట్టు అది. ఎన్నో రంగురంగుల పక్షులకు నివాస స్థానం. ఆ మైదానంలో వీచే చల్లగాలితో పాటు పక్షుల కిలకిలరావాలు ఆహ్లాదంగా పలకరించాయి. మైదానానికి ఇటువైపు ఒక పొదకి బంగారు, చెంగావి రంగులు కలబోసిన పూలు గుత్తులు గుత్తులుగా పూసాయి. దానిపై ఓ వైలెట్ పూలు పూసిన తీగ ఎగపాకి ఉంది. ఆ ఫెన్సింగ్‌ని ఆనుకొని అలా నిలబడిపోయి ఆ దృశ్యాన్ని తదేకంగా చూశాను. ఇంతకంటే అందమైన గడ్డి మైదానం, ఇంత అందమైన దృశ్యం మరెక్కడా లేదనుకుంటా... దేవుడు ఇంకొంచెం శ్రద్ధ చూపి చేసాడేమో? ఈ దృశ్యాన్ని చూసాకా మనసంతా హాయిగా ఉంది. గుండెల నిండా ఆ స్వచ్ఛమైన చల్లని గాలిని పీల్చుకొని వెనుతిరిగా...

ఆ దృశ్యాన్ని మళ్లీ చూద్దామని... ఆ ప్రకృతి రమణీయతకు పులకరించి పోదామని ఆ తర్వాత రోజు కూడా అటుగా వెళ్ళాను. చూస్తే ఏముంది? అంతా నాశనం. ఒక రైతు నాగలిని అనుకొని ఉన్నాడు. అంతా వికృతమైన నాగటి చాళ్ళు. మెత్తటి పచ్చగడి స్థానంలో బయటకు పొడుచుకుని వచ్చిన రాళ్ళు, మట్టి గడ్డలు... మైదానానికి చివర ఉండే ఆ చెట్టు కొమ్మలు కూడా నరికేశారు. పక్షుల కిలకిలరావాలకు బదులు... అంతా నిశ్శబ్దం... మట్టి నుండి బయటికి వచ్చిన పురుగులను, చెదలను తినడానికి అక్కడక్కడ కొంగలు... ఆ వైలెట్ పూలు పూసే లత, ఆ బంగారు చెంగావి పూల పొద ఏమయ్యాయో? చాలా బాధపడ్డాను. ఇంత అందమైన దృశ్యాన్ని పాడు చేయడానికి ఆ రైతుకు మనసెలా వచ్చిందో? అలా ఆలోచిస్తూ యూనివర్సిటీని చుట్టేసి వచ్చా! చూడకూడదు అనుకుంటేనే మళ్ళీ ఆ మైదానం వైపు చూశా!

అంతలోనే ఓ అదృశ్య హస్తం నా కళ్లు తెరిపించింది. నా మనోనేత్రాల ముందు ఓ రూపం కదలాడింది. పంట పండి కోతకు సిద్ధంగా ఉన్న పొలం సూర్యుని బంగారు కిరణాలలో మెరిసిపోతూ భారంగా ఊగుతున్న కంకులు...

ఆ బంగారు కంకుల మధ్య నేల నిన్నటి కంటే వింత అందాలను సంతరించుకుంది.

మన పరమ సేద్యగాడు వచ్చి మన హృదయాలను, నాగలితో లోతుగా దున్నేటప్పుడు, మనకి అంతవరకు ఎంతో అందంగా కనిపించిన వాటిని త్రవ్వి, వేళ్ళతో సహా పెకిలిపించినప్పుడు, బాధగా చూస్తున్న మన కంటికి... పుష్కలంగా పండి కోతకు సిద్ధంగా ఉన్న పొలం కనిపించాలి. ఇవి మామూలు కళ్ళకు కన్పించవు. ఆత్మ నేత్రాలతో చూడాలి.

దేవుడు నా ఆత్మను దున్నుతుంటే నేనెందుకు పెనుగులాడాలి. సగం పని చేసి, వదిలేసే సోమరి రైతు కాదే నా దేవుడు. పంట పుష్కలంగా పండించడం కోసమే ఆయన ఇదంతా చేస్తున్నాడు.

ఆత్మ దేవుడు నేర్పుతున్న పాఠాలను వింటూ, అలా ఓ చెట్టు కింద ఉన్న బండరాయిపై కూర్చున్న కళ్ళు మూసుకుని.



కాంటాక్ట్స్‌లో ఉన్న ఆ ఇద్దరు తమ్ముళ్ళు ఈ లాక్ డౌన్ కాలంలో... జూమ్‌లో జరిగిన ఇబియస్‌లకు మరో నలుగురు తమ్ముళ్లను తేవడం గుర్తొచ్చింది. వాళ్ళని ఫాలోఅప్ చేయడానికి ఆ ఇద్దరు తమ్ముళ్లు ఎంతగా సహాయం చేసింది... తరచుగా ఆ నలుగురితో మాట్లాడం... ప్రోత్సహించటం... ప్రార్థించడం... ఆ విషయాలన్ని మళ్ళీ నాకు అప్‌డేట్ చేయడం అన్నీ ఒకదాని వెంట ఒకటి గుర్తొచ్చాయి.

మైదానాన్ని దున్నిన రైతుని చూసినప్పుడు... ఇంత మంచి మైదానాన్ని పాడు చేయడానికి మనసెలా వచ్చిందని వాపోయాను. లాక్ డౌన్ లేకపోతే కనీసం ఆ తమ్ముళ్ళతో అప్పుడప్పుడైనా కలిసి మాట్లాడేవాడిని కదా? అంటూ తెగ బాధపడిపోయాను. మైదానాన్ని దున్నకపోతే ఆ బంగారు పంట పండదు కదా! ఈ లాక్ డౌన్ లేకపోతే ఆ నలుగురు తమ్ముళ్ళు దొరికితే వారు కాదేమో? కాలేజీలో ఉంటే ఈ ఇద్దరు తమ్ముళ్ళు అంత శ్రద్ధ తీసుకునే వారు కాదేమో?

మరోవైపు "ఇశ్రాయేలీయుల భయంచేత ఎవడును లోపలికి రాకుండనూ, లోపలికి పోకుండనూ యెరికో ద్వారము గట్టిగా మూసి వేయబడెను. అప్పుడు దేవుడు... "చూడుము, నేను యెరికోనూ, దాని రాజును పరాక్రమముగల శూరులను నీ చేతికి అప్పగించుచున్నాను" (యెహోషువ 6:1).

ఆరు రోజులు కష్టపడి యెరికో చుట్టూ తిరిగి వచ్చినా ఇసుమంత మార్పు కూడా లేదు. ఒక చిన్న రాయి కదిలిన ఆనవాళ్ళు లేవు. ఎంతో నిరాశ... నిస్పృహ... అలసట... ఇంత గట్టి ప్రాకారాలు ఎప్పటికి కూలెనూ?

కూలే సమయం రానే వచ్చింది. యాజకుల బూరల ధ్వనికి, ఇశ్రాయేలీయుల కేకల ఆర్భాటానికి... యెరికో ప్రాకారపు పునాదులు కదిలాయి. ఎంతో గట్టి రాళ్ళు అయినప్పటికీ పూచిక పుల్లలాగా దొర్లుకుంటూ వచ్చే సవ్వడి... నా ఆత్మ చెవులకు వినబడ్డాయి. వినబడుతూనే ఉన్నాయి.

అలా కళ్లు మూసుకుని ఆత్మ దేవుని పాఠాలు విన్నాక, నా మనసు పుస్తకంలో నా భావాలు ఇలా రాసుకున్నా...


నన్ను ఉండమన్న చోటే ఉంటాను... ప్రభూ
నీవు చేయమన్న పని చేస్తాను
నీవిచ్చిన పొలం చిన్నదైనా...సారం కొదువైన వ్యవసాయానికి
అనువుగా లేకపోయినా
ఇక్కడే ఉంటాను... నీవు చెప్పిన పని కొనసాగిస్తాను నీదే
కదా! ఈ పొలం
విత్తనాలు ఇస్తే విత్తుతాను
నేల దున్ని... నీవిచ్చే వాన కోసం కనిపెడతాను
మొలకెత్తి నప్పుడు ఆనందిస్తాను...
సాయంత్రమైనప్పుడు బరువైన నా నాగలిని
నీ ముందుంచుతాను

నన్ను ఉండమన్న చోటే ఉంటాను... ప్రభూ
నీవు చేయమన్న పని చేస్తాను
నా విత్తనాలు రక్కసి ముళ్లపొదల్లో పడినా
రాతి నేలలో పడినా... పక్షులు ఎత్తుకుపోయేబాటలో పడినా
నిరాశ చెందను... నిరీక్షిస్తాను...మళ్ళీ ప్రయత్నిస్తాను

నీవు మళ్లీ నాకు తెలియజేసే వరకు...
ఇక్కడే ఉంటాను ప్రభూ...
నీవు చేయమన్న పనే చేస్తాను

**– శ్యామలా కృపారావు,** ఎ.జి. జోన్.





# EU Ministry @ Gajwel

## Introduction

Gajwel (Siddipet District) is the place represented by the Chief Minister of our Telangana State. It is about one-hour drive from JBS and seems to be a place filled with Government colleges. A Educational Hub (KG to PG) has been developed by the State Government. On way to Gajwel Educational Hub, we first come across Girl's Colleges, then Boy's Colleges and the hostels are a little further away. Starting with Junior College, students can continue their education here up to Diploma, Degree and P.G in these colleges. Apart from these, there are also some private colleges. Gajwel is a place where our EU ministry is much needed.





## Brief History of Gajwel Ministry

1. According to reliable sources, EU ministry was initiated at Gajwel in the year 1991-1992 by Br.Gideon (World Vision), and few of the first believing students were Sis.Ruth, Sis.Majula, Br.Janson, Br.Luke Raj, Br.Elisha, Br.Shekar, Br.Jeevarathnam, Br.Rajendhar, Br.Prabhakar.
2. Br.M. Isaac, Staff (presently at Bangalore), Br.Sundar Singh Babu Staff (presently National Staff) made pioneering efforts for the Gajwel EU ministry.
3. Br.Ashirvadham (Staff Coordinator) was based at Gajwel and contributed much for the Ministry.
4. Our present SS Br.G.Sudhir Kumar was based at Gajwel for some time and contributed a lot for the ministry.
5. Br.Brahmaiah, Staff did remarkable ministry, he took bible studies in the GMR Poly technique college, also Br.Udhay Bhaskar, Staff contributed for the ministry.
6. Br.Obulesu, Staff continued the efforts in Gajwel with the help of Medak Pioneering Cell.
7. Br.Ramesh (as single graduate) contributed much for the ministry.
8. Br.Sudhakar (as Graduate Helper) put his efforts for the ministry
9. Br.Nagireddy Family and Br.Prasanna Family contributed much for the ministry with the help of local graduates Sis.Kanthamani, Sis.Ruth, Br.Mohan Rao and some of the local pastors.
10. Br.Prabhakar Staff Family have been keeping their efforts for the ministry,
11. In due time many programs like retreats, E Camps, 3 DT Camps, Follow ups, Picnics and pre Christmas programs have been conducted.
12. Polytechnic student contacts for the period 2015–18 were: Br.Sravan, Br.Varaprasad, Br.Anju, Br.Vikram, Br.Phillip, Br.Kamal, Br.Yashvanth, Br.Venkat, Br.Satish, Br.Sudhakar, Br.Niranjan Br.Naveen.
13. Local Graduates for 2015-18 were:
    Sis.Kanthamani, Sis.Ruth, Br.Mohan Rao, Br.Yadagiri, Br.Prasanna, Br.Praveen and Br.Nagi Reddy



## Scope for the Ministry

1. Many students are from different districts of the state. Almost all (Diploma, Degree, PG) students both boys and girls can be reached in one place. Many Diploma students are studying there.
2. Good open homes and local pastors support for the ministry.

## Challenges for the Ministry

1. Majority students are irregular to college before and after their semester exams. So it is difficult to reach and nurture them at times.
2. Educational hub is little far from Gajwel town. Because of distance students sometimes don't show interest to attend our Bible studies.
3. There are no single graduates and young couple who are willing to do ministry.
4. Wrong impact on students due to false teachings and wrong Doctrines.

## Prayer Points

1. Pray for single graduates/ EGF young family may come to Gajwel.
2. Pray for new student's contacts.
3. Pray for ministry may be restarted after this Covid-19 situations.
4. Pray for girls ministry – we want to start EBS for the few contacts we have.
5. Pray for the Single Staff Br.Nagaraju's ministry for the Gajwel after this lockdown.
6. Pray for Br.Prabhakar Staff family may do effective ministry at Gajwel also.

## Conclusion

In the united Medak District after Siddipet (our Focused area), Gajwel is the most needy area for the ministry. District Committee and Staff are praying and planning for Gajwel to be reached fully, for this along with staff visits, some of our single graduates (MPC members) have came forward to own this area and win this area for the Lord.

**- Ch.Prabhakar Rao,**
Staff, Sangareddy.



## మహిమ ప్రవేశం

**"నీతిమంతుని జ్ఞాపకముచేసికొనుట ఆశీర్వాదకరం" – సామెతలు 10:7**

సిస్టర్ సిహెచ్.ఆర్.సుజాత ఉజ్జీవానంద్ గారు నవంబర్ 9న, 2020, ప్రభువు నందు నిద్రించారు. వీరు 1980 దశకంలో సనత్‌నగర్‌లో ఉండేవారు. 1987లో హైదరాబాద్‌కు అవుట్ రీచ్‌గా ఉన్న వికారాబాద్‌ను అప్పటి అవుట్ రీచ్ బృందంతో కలిసి సందర్శించేవారు. పెద్ద కుమార్తెగా, తల్లిదండ్రులు మరణించడంతో తోబుట్టువుల బాధ్యతను తన మీద వేసుకున్నారు. బ్రదర్ ఉజ్జీవానంద్ గారితో వివాహం జరుపబడడానికి డా.మనోహర్ పాల్ గారు సహాయం చేసారు. డా.శారా చెరియన్ గారు ఆమెకు మెంటర్‌గా ఉన్నారు. ఆనారోగ్య సమస్యలు ఉన్నప్పటికీ విద్యార్థి పరిచర్య పట్ల మక్కువను చూపేవారు. కుటుంబ ఆదరణ కొరకు ప్రార్థించండి.

# విద్యార్థి వెలుగు

# యు.ఇ.యస్.ఐ - టి.యస్ మాస పత్రిక




జనవరి 2018 జనవరి 2019 జనవరి 2020 అక్టోబర్ 2020

ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు మన రక్షకుడు, ప్రభువైన యేసుక్రీస్తు నామములో శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ క్రింది విషయాలు గమనించాలని కోరుతున్నాము.

1. ప్రతి గ్రాడ్యుయేట్, విద్యార్థి, స్టాఫ్ విద్యార్థి వెలుగు మ్యాగజైన్‌ను తప్పనిసరిగా కలిగి ఉండాలని కోరుతున్నాము. అలాగే మీ సంఘస్తులకు, బంధువులకు, స్నేహితులకు దీన్ని పరిచయం చేస్తారని ఈ పరిచర్యను ప్రోత్సహిస్తారని ఆశిస్తున్నాము.

2. విద్యార్థి వెలుగు మ్యాగజైన్‌కు జీవితకాల చందాదారులుగా చేరినవారు చందాను వాయిదాల రూపంలో ఇంకా చెల్లించవలసి ఉంటే విద్యార్థి వెలుగు అకౌంట్ వివరాలు 3వ పేజీలో ఉన్నాయి. అకౌంట్‌లో మనీ జమ చేసిన తర్వాత మేనేజింగ్ ఎడిటర్ బ్ర.జాన్ భూషణంకు యస్‌యంయస్, వాట్సాప్ ద్వారా లేదా 9491595765 కు ఫోన్‌చేసి తెలియజేయగలరు.

3. అడ్రస్ మారినా, నూతన సబ్‌స్క్రిప్షన్, రెన్యువల్ కొరకు మేనేజింగ్ ఎడిటర్ బ్ర.జాన్ భూషణంను (9491595765) లేదా ఇ-మెయిల్ editorvv2018 @gmail.com ద్వారా సంప్రదించగలరు.

4. మ్యాగజైన్ అభివృద్ధి కొరకు కార్పస్ ఫండ్ ఉంది. ఎవరైనా డొనేషన్ పంపాలనుకుంటే మూడవ పేజిలోని విద్యార్థి వెలుగు అకౌంట్‌కు పంపగలరు.

5. ప్రస్తుత పరిస్థితులలో విద్యార్థి వెలుగు మ్యాగజైన్‌ను పోస్ట్ ద్వారా పంపించలేకపోవుటచే చందాదారులకు నాన్ టియస్, జిల్లాల వారిగా వాట్సాప్‌లో సాఫ్ట్ కాపీని సర్క్యులేట్ చేస్తున్నాము. ఒకవేళ చందాదారుని మొబైల్ నెంబర్ అందులో చేర్చబడకపోయినా, నెంబర్ మారినా తెలియజేయగలరు. అందరూ చదివి ఆత్మీయ మేలు పొందునట్లు భారంగా ప్రార్థించండి, ప్రోత్సహించండి.

– విద్యార్థి వెలుగు ఎడిటోరియల్ బోర్డ్

# దేవుని విశ్వాస్యత

### భరించలేని బాధ

ప్రశ్నలు, సందేహాలు గునపాల్లా నా దేహాన్ని నలుమూలల గుచ్చుతున్నాయి. నా భార్య, పిల్లలు, తల్లిదండ్రులు అందరూ ప్రాణాంతక వైరస్‌కు బలి అవుతారా? దానికి నేనే కారణమా? అనే ప్రశ్నలు నన్ను అత్యంత బాధకు గురిచేశాయి.

ఆగస్టు 24న పరీక్ష, 26న ఫలితం వచ్చింది. ఆ రాత్రి నాకు నిద్ర పట్టలేదు. కోవిడ్ పాజిటివ్ అని తెలిసిన తర్వాత ఇది నా పరిస్థితి. దేవుని సన్నిధిలో ప్రార్థించాను. మర్నాడు నా భార్య జ్యోతి కూడా పాజిటివ్ అని సమాచారం వచ్చింది.

వృద్ధులైన తలిదండ్రులు, పిల్లలు ఉన్నారు, వారికేమవుతుందోనని వణికిపోయాను. ఇరుగు పొరుగు వారికి తెలిస్తే వాళ్ళెలా స్పందిస్తారో అని మదనపడ్డాను. రెండు రోజుల తర్వాత వైరస్ ప్రభావం మొదలైంది. తీవ్రమైన జ్వరం, విరోచనాలతో బాధపడ్డాను. నా జీవితంలో ఎప్పుడూ లేనంత ఒత్తిడికి గురైయ్యాను.

### ఆక్రందన

తీవ్రమైన ఒత్తిడిలో దేవునిని వేదనతో పిలవడమే కాకుండా నిస్సహాయంగా మొరపెట్టి, సహాయం కోసం అరిచాను. దేవుని సన్నిధిలో కరుణించమని కేకలు వేసి అపరంజి వంటి ఆయన పాదాలను పట్టుకున్నాను.

బైబిల్‌లోని యోబు జీవితం, అతని విశ్వాసం గుర్తుకొచ్చాయి. అంత క్లిష్ట సమయంలో కూడా దేవుని ఘనపరిచాడు. గనుకనే లేఖనాల్లో గొప్ప వ్యక్తిగా అతని జీవితం గురించి రాయబడింది. నిజంగా ఆయన గొప్ప వ్యక్తి.

తన ఏకైక కుమారుని బలి ఇవ్వడానికి వెనుకాడని అబ్రాహాం జీవితం గుర్తుకొచ్చింది. నన్ను నేను పోల్చుకొని చూసినప్పుడు నాదెంత అల్ప విశ్వాసమో అని చాలా బాధపడ్డాను. ప్రభువును నా అవిశ్వాసం ద్వారా దు:ఖపరిచానని చెప్పుకోవడానికి సిగ్గుపడుతున్నాను. అయినా నాపై ఆయనకెంత ప్రేమ, ఎంత ఓర్పు. నా జీవితంలో ఇంకా కార్యం చేస్తున్నారు.

### ప్రార్థనకు జవాబు

ఓ రోజు తీవ్రమైన జ్వరంతో లేచాను. ఒళ్లంతా సూదులతో గుచ్చుతున్నట్లు ఉంది. ఆ చలి జ్వరం తట్టుకోలేక ఏడ్చాను. నా కన్నీళ్ళు ప్రభువు చూచి నన్ను ముట్టారు. జర్వం నన్ను విడిచి పోయింది. ఆ తర్వాత మళ్ళీ జ్వరం రాలేదు. మా దగ్గరే ఉన్న తల్లిదండ్రులకు, పిల్లలకు పరీక్ష చేయాల్సిన అవసరం ఏర్పడింది. ఎవరు నెగిటివ్, ఎవరు పాజిటివ్ అనే సంఘర్షణ, భయం, అనిశ్చితి గుండా వెళ్ళాం.

దయగల దేవుడు మాపై కనికరం చూపారు. అసలు తల్లిదండ్రుల్ని, పిల్లల్ని ఎవరూ పరీక్షకు తీసుకెళ్ళలేని పరిస్థితి. ఆ పరిస్థితిల్లో నేను మాస్క్ వేసుకొని రోడ్డు పైకి వెళ్లాను. సహాయం కోసం మీ దూతలను పంపమని ఆయనను ప్రార్థించాను. ఓ ఆటో డ్రైవర్ వచ్చాడు. పరిస్థితిని వివరించాను. నేను చెప్పిన అడ్రస్‌లో పరీక్ష కేంద్రం లేదు. తానే ఏ కేంద్రంలో పరీక్ష చేస్తారో తెలుసుకొని అక్కడ మా తల్లిదండ్రులకు, పిల్లలకు టెస్ట్ చేయించాడు. అందరికి నెగిటివ్ వచ్చింది. తల్లిదండ్రులను హైదరాబాద్‌లోని మా సోదరి దగ్గరకు పంపడానికి ప్రభువు సహాయం చేశారు.

### కృతజ్ఞతలు

దేవుని దయవలన మేము కోలుకున్నాం. మేము నేర్చుకున్న పాఠాలలో, ఎదుర్కొన్న యుద్ధంలో సహాయం చేసిన దేవునికి మా ఆరాధన, స్తుతి, మహిమ కలుగును గాక!

సాల్మన్ హెర్మే అన్న 1 కొరింథీ 10:13 లోని "దేవుడు నమ్మదగినవాడు, మీరు సహింపగలిగినంతకంటె ఎక్కువగా ఆయన మిమ్మును శోధింపబడ నియ్యడు" అనే వాక్యాన్ని చెప్పి బలపరిచారు. తాళ్ళూరి ప్రసాద్ అన్న, అక్క ఫోన్ చేసి ధైర్యపరిచారు.

దేవునికి నమ్మకస్తులంగా, ప్రభువుకు మహిమకరంగా సేవ చేయులాగున ప్రార్థించండి. ఈ కష్టంలో సహాయం చేసిన ఎగ్జిక్యూటివ్ మెంబర్స్, స్టేట్ సెక్రటరీ, స్టాఫ్, యు.యస్‌లోను, భారతదేశంలోను ఉన్న గ్రాడ్యుయేట్స్, విద్యార్థులందరికీ మా వందనములు.

అన్ని విధాలుగా సహకారం అందించిన ప్రతి ఒక్కరికి వందనములు. ముఖ్యంగా వరంగల్ ఇ.యు, ఇ.జి.యఫ్ చూపిన ప్రేమకు దేవునికి ఎంతో ఋణస్తులం.

– దాసరి రాజేష్, స్టాఫ్, వరంగల్

# Battle

## Resounding Victory

The Sun above turned red
Having drunk the day-long clamour
And the valley below is red too
With our Crimson uniforms
And the blood spilt by
Our callous swords

We fought the battle like the Lions
Marching ahead with power.
While the arrows, spears and slings
Played the Symphony
We grabbed our victory
With a mighty roar.

With our heads held high
We paraded to the grand celebrations.
The place was raining
Carnations and chrysanthemums
And the cheers there
Just made us deaf.



The king honoured me with heaps of praises
A diadem of red rubies
And a page in the Chronicles
Lo! A great banquet was set
With barrels of red wine
And platters of red meat

Long after the moon fell asleep
And the red flambeaus smiled good night
I ambled along the streets.
And when I reached home,
A pool of scarlet roses
was waiting for my embrace.

It was toasty warm and
Very soon,
its fragrant lullaby
gently rocked me to sleep.
A sleep
That put my reds to rest

## Breakdown

The day that followed
Is grey and white
No battle to fight
No history to write

Yesterday's reds become a bore
And those rubies glitter no more
I am low at the core
And like to stay indoor



I just hate the Sun
My uniform, my swords
And all my yester delights

I feel miserable and tired
Irritated and angered
And it's the same
Whole day and night

I see white all over
On the walls, ceiling, the floor
And on everything I wear
White – Just dull white

My pillow is my only consort
She's quiet, she's white, she's wet
But she is all eyes and ears

## Help Me Fight

Well, they said this too is a battle
The one which needs a lot of mettle
Not the battle of arrow and sword
But of my soul and my mind

I wish I were more prepared
Like a fighter well trained
I wish they taught me this
Along with other battle skills

I want to fight like the Lion
Marching ahead without fear
While all these noises
Create a cacophony,
I want to grab my victory
With a mighty roar.

But I can't fight this alone:
I ran out of my battle tactics
And am too tired to lift my sword

I need you
I need your presence
Your shoulder, your ear

I need some kind words
A wise counsel and may be
A visit to the specialist


Will you help me fight?

- R.Grace Geethika
Vidyanagar Zone



## నవంబర్'20 పజిల్

## దానియేలు (4-8 అధ్యాయాలు)



**అడ్డం:**


1. దేవుని ఆధిపత్యం ఎప్పటివరకు నిలుచును? (ఎడమకు)
2. మహా వృద్ధుడు కూర్చొని ఉన్న సింహాసనము దేనివలె మండుచుండెను? (కుడికి)
3. దానియేలు, దర్యావేషు ప్రభుత్వ కాలంతో పాటు ఎవరి ప్రభుత్వ కాలమందును వర్ధిలాడు? (కుడికి)
4. ఎవరు తప్ప తన రాజ్యములో ఏ జ్ఞానియు తాను కనిన కల భావమును చెప్పనేరడని రాజు భావించాడు? (ఎడమకు)
5. రాజు కనిన కలభావమును చెప్పుటకు శకునగాండ్రును, గారడీ విద్యగల వారితో పాటు ఎవరెవరు వచ్చారు? (ఎడమకు)
6. ఒక నది దగ్గర దానియేలునకు కలిగిన దర్శనం దేనిగూర్చినది? (ఎడమకు)
7. బెల్షస్సరు రాజు తన ఆధిపతులలో ఎంతమందికి గొప్ప విందు చేయించాడు? (ఎడమకు)

**నిలువు:**

2. రాజు కనిన కల భావం ప్రకారము ఆయన ఎవరి మధ్య నివాసం చేయును? (క్రిందకు)
8. దానియేలునకు కలిగిన ఒక దర్శనము ఏ నది ప్రక్కన ఉన్నట్టు కలిగింది? (క్రిందకు)
9. దానియేలునకు కలిగిన దర్శనములోని పొట్టేలుకు ఉన్న రెండు కొమ్ములు ఏ ఏ రాజులను సూచిస్తుంది? (క్రిందకు)
10. దానియేలునకు కలిగిన దర్శనములోని నాలుగు జంతువులలో మొదటిది దేనిని పోలి ఉంది? (క్రిందకు)
11. మహా జంతువులు నాలుగు, నలుగురు రాజులను సూచిస్తూ లోకమందు ఏమి చేయబోవును? (పైకి)
12. రాజు కనిన కలలో చూచిన చెట్టు ఆకారం ఎంత విశాలంగా ఉంది? (క్రిందకు)
13. బెల్షసరు తర్వాత రాజుగా సింహాసనమెక్కింది ఎవరు? (పైకి)

## అక్టోబర్'20 పజిల్ జవాబులు

## దానియేలు (1-3 అధ్యాయాలు)



**విజేత:** యం. ప్రియాంక, కొండమల్లేపల్లి

# TREASURER'S REPORT

# కోశాధికారి కలం నుండి.....

**"మీరు కట్టని పట్టణములను మీకిచ్చియున్నాను. మీరు వాటిలో నివసించుచున్నారు. మీరు నాటని ద్రాక్షతోటల పండ్లను ఒలీవతోటల పండ్లను తినుచున్నారు"** (యెహొషువ 24:13).

ప్రియమైన **యు.ఇ.యస్.ఐ-టి.యస్** సభ్యులకు ప్రభు క్రీస్తు నామములో శుభములు. గొప్ప దేవుడు తన మహా కృప చొప్పున సభ్యులందరినీ కాపాడుతున్న విధమును బట్టి ఎంతగానో స్తుతించుచున్నాను.

ప్రస్తుత పరిస్థితులను బట్టి ఒక దినం గడిస్తే హమ్మయ్య! మరొక నూతన దినములోకి వచ్చాము అని రోజులు లెక్కపెట్టుకుంటూ, భవిష్యత్తు గురించి చాలా అయోమయంలో ఉన్నవారు ఎందరో. ఈ నెల జీతము వస్తుందో? రాదో? ఉగ్యోగం ఉంటుందో? లేదో? అనే భయంతో గడిపే వారు అనేకమంది. కానీ యెహొషువ 24:13లో చెప్పబడినట్లు ఈ కష్టకాలంలో ప్రభువు కార్యాలను మన అనుదిన జీవితంలో కూడా చూడవచ్చు. "మీరు కట్టని పట్టణములను మీకిచ్చియున్నాను. మీరు వాటిలో నివసించుచున్నారు. మీరు నాటని ద్రాక్షతోటల పండ్లను ఒలీవతోటల పండ్లను తినుచున్నారు". అలా ఇశ్రాయేలు ప్రజలు వాగ్దానం చేసిన భూమిని విధేయత ఫలితంగా స్వాధీనం చేసుకున్నారు కానీ! చెమట, శ్రమ లేదా సహజ ప్రతిభ వలన కాదు అని గుర్తు పెట్టుకుందాం. మన జీవితం పట్ల ఆయనకున్న ఉద్దేశంలో మనం ఉంటే, ఊహించిన దానికంటే గొప్పగా మన భవిష్యత్తును తీర్చుదిద్దుతాడు అని గుర్తుపెట్టుకొందాం. మనకు అప్పగించిన ఈ విద్యార్థి పరిచర్యను మన అనుదిన ప్రార్థనలో యెత్తిపట్టుకుందాం.

**స్తుతించండి:**

1. స్టాఫ్‌కు సకాలంలో 100% జీతములు ఇవ్వగలిగిన దాన్ని బట్టి

**ప్రార్థించండి:**

1. ప్రతి నెల బడ్జెట్ రూ. 7.7 లక్షల కొరకు
2. డిసెంబర్ మాసంలో మన ప్రియమైన స్టాఫ్‌కు ఇచ్చే క్రిస్మస్ గిఫ్ట్‌కు అవసరమైన రూ. 1,75,000 కొరకు
3. స్టడీ సెంటర్ రెండవ మరియు మూడవ దశ నిర్మాణ పనులు పూర్తి చేయడానికి కావలసిన రూ. 21,00,000 కొరకు

**ప్రశ్న:** మన రాష్ట్రములో ఎన్ని ఇజియఫ్‌లు స్టేట్ ఆఫీస్‌కి క్రమమము తప్పకుండ కాంట్రిబ్యూషన్స్ పంపుతున్నాయి?

**జవాబు:** దాదాపుగా 100 ఇజియఫ్‌లు ఉంటే 76 ఇజియఫ్‌లు మాత్రమే క్రమముగా పంపుతున్నాయి, అంటే 76% మాత్రమే, మిగిలిన వారు కూడా క్రమం తప్పకుండ పంపించిన 100% చేరుకోగలం.

**గమనిక:**

1. నూతనంగా బాధ్యతలు తీసుకున్న కోశాధికారులందరూ మీ మొబైల్ నెంబర్, మెయిల్ ఐడి, పోస్టల్ అడ్రస్‌ను అకౌంటెంట్ (7386598974)కు ఎస్ఎంఎస్/ వాట్సాప్ ద్వారా తెలియజేయగలరు.
2. ఇప్పటివరకు ఉన్న రశీదులను పంపడానికి వీలుగా కోశాధికారులందరూ మరొకసారి మీ చిరునామాను అప్డేట్ చేసుకోవాల్సిందిగా మనవి.

ఇట్లు
క్రీస్తులో మీ సహోదరుడు
డి. అనీల్ కుమార్

| UESI - TS MONTHLY REQUIREMENT - Rs. 7.7 Lacs. | | | |
|---|---|---|---|
| Oct-20 | | | |
| **RECEIPTS** | **Rs.** | **PAYMENTS** | **Rs.** |
| General Contribution | 5,72,766.00 | Field Staff Salaries | 4,18,359.28 |
| Staff Support | 83,500.00 | Office Staff Salaries | 90,949.32 |
| Deficit | 32,496.14 | Gratuity | 1,10,005.00 |
| | | Office Rent | 13,000.00 |
| | | Repairs & Maintenance | 12,448.54 |
| | | UESI | 25,000.00 |
| | | NEGF | 3,000.00 |
| | | Bihar State Support | 16,000.00 |
| **Total** | **6,88,762.14** | **Total** | **6,88,762.14** |
| | | | |
| UESI (Support from EUs/EGFs) | 2,23,550.00 | UESI | 2,23,550.00 |
| | | | |
| **Grand Total** | **9,12,312.14** | **Grand Total** | **9,12,312.14** |

# నీ వేలిముద్రలేవి?

వర్షించకుండానే వెళ్ళిపోయిన మేఘంలా
జ్వలించకుండానే ఆరిపోయిన దీపంలా
మట్టిలో తలాంతుల్ని పాతేసుకుని
నీలోని అగ్నిని లోలోనే ఆర్పేసుకుని
ఒక చిరునవ్వునైనా వెలిగించకుండా
ఒక భుజాన్నైనా ఆప్యాయంగా తట్టకుండా
ఈ లోకాన్ని వదిలి వెళ్తావా?

ఏదో ఒక శిల నీ చేతి స్పర్శకోసం
ఎదురు చూసే ఉంటుంది
ఉలినీ సుత్తినీ గుడ్డలో చుట్టుకొని
ఉలుకూ పలుకూ లేకుండా
ఉదాసీనంగా నువ్వు తనను
దాటుకుంటూ వెళ్ళినప్పుడు
మౌనంగా రోదించి ఉంటుంది!

కష్టాల వానలో తడుస్తూ
ఏదో ఒక హృదయం
నీ ఆసరాకోసం ఆశపడే ఉంటుంది
ఓదార్పు గొడుగును మడిచి చంకలో పెట్టుకొని
చకచకా నువ్వు సాగిపోతున్నప్పుడు
నిరాశతో నీరుగారి ఉంటుంది!

ఏమీ అమ్మకుండానే
దుకాణం మూసేసినట్టు
పాడకుండానే కచేరి కట్టేసినట్టు
ఏమీ సాధించకుండానే అలసిపోయి
అసలు జీవించకుండానే చనిపోయి
కాలగర్భంలో నువ్వు కలిసిపోతుంటే
ప్రపంచం నిన్ను చూసి
గుండెలు బాదుకునే ఉంటుంది!

చరిత్రపుటల్లో నీ గురించి
ఒక పేజీ కూడా నింపకుండా
కనీసం నీవు వచ్చివెళ్ళిన
జాడలేవీ వదలకుండా
ఈ లోకాన్ని వదిలి వెళ్తావా?

**కీ॥శే॥ డా.తాళ్ళూరి ప్రసాద్**
గారి కలం నుండి జాలువారిన
అద్భుత కవిత

ఆధారం: విద్యార్థి జ్వాల



ప్రముఖ క్రైస్తవ రచయిత, డా. తాళ్ళూరి ప్రసాద్ గారు నవంబర్ 9, 2020, ఉదయం 5 గంటలకు ప్రభువు నందు నిద్రించారు. వీరు అనేక మందిని, సంఘాలను తన రచనల ద్వారా ఎంతో ప్రభావితం చేసారు. సరియైన రచనలు మన క్రైస్తవ్యంలో రావటంలేదని, మంచి క్రైస్తవ రచయితలను అనేకులను తయారు చేయాలని ఎంతో తాపత్రయపడి, అనేకులకు తర్ఫీదునిచ్చారు. యుఇయస్ఐ పరిచర్యకు, వరల్డ్ విజన్ ఆఫ్ ఇండియాకు గొప్ప సేవలందించారు. విద్యార్థి దశనుండే అనుక్షణం ప్రేషిత సేవా దృక్పథం కలిగి జీవించారు. వీరికి భార్య, కుమార్తె ఉన్నారు. కుటుంబ ఆదరణ కొరకు ప్రార్థించండి.

Edited Printed and Published by Mr. Sudhir Kumar Gaddam for UESI-TS Publication Trust, Flat No.107, Archana Enclave, Near Mahindra Hills Cross Road, East Marredpally, Secunderabad-500026 and Printed at Marvellous Printers, Nallakunta, Hyderabad.